జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి | బుధవారం 12 నవంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## జడ్జీలపై ఆరోపణలు చేయడం ట్రెండ్‌గా మారింది

- ఇలాంటి పరిణామాలు న్యాయవ్యవస్థ సమగ్రతను తీవ్రంగా దెబ్బతీస్తాయి
- వీటిని అడ్డుకోవాలి.. సుప్రీంకోర్టు ఆందోళన
- ఈ పిటిషన్‌పై రెండు వారాల్లో వాదనలు వింటాం
- వివిధ అంశాలను ఏఐ వ్యవస్థలతో కావాల్సిన విధంగా మల్చుకునే ప్రమాదముంది

# పెట్టుబడులకు ఏపీ స్వర్గధామం

- ఆలోచనతో రండి.. పారిశ్రామికవేత్తలు కండి
- సీఎం చంద్రబాబు పిలుపు
- కనిగిరిలో ఎంఎస్‌ఎంఈ పార్కును ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- సీఐఐ సదస్సులో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులే టార్గెట్
- గత పాలనలో పరిశ్రమలు రాష్ట్రం విడిచి పారిపోయాయన్న సీఎం
- 2026 నాటికి వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ



**అమరావతి**

యువత మంచి ఆలోచనలతో ముందుకు వస్తే, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే బాధ్యత తమదని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి 175 నియోజకవర్గాల్లో 'ప్లగ్ అండ్ ప్లే' విధానంలో పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేసి, లక్షలాది ఉద్యోగాలు సృష్టిస్తామని ఆయన ప్రకటించారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పెదఈర్లపాడులో ఏర్పాటు చేసిన ఎంఎస్‌ఎంఈ పార్కును మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మరో 17 జిల్లాల్లో రూ.873 కోట్ల వ్యయంతో 868 ఎకరాల్లో అభివృద్ధి చేసిన 49 ఎంఎస్‌ఎంఈ పార్కులకు వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. వీటితో పాటు రూ.25,256 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటైన 38 మెగా పారిశ్రామిక - మిగతా3లో



## ప్రజాస్పందనను బలంగా వినిపిద్దాం

- రాష్ట్ర వ్యాప్త ర్యాలీలకు పార్టీలకతీతంగా అంతా కలిసి రావాలి
- పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపు
- ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై రేపు గట్టిగా పోరాటం చేద్దాం
- అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలదలో కేంద్రాల్లో ర్యాలీలను సూపర్ సక్సెస్ చేద్దాం
- జగన్ తెచ్చిన వైద్య విప్లవాన్ని చంద్రబాబు నిర్వీర్యం చేశారు.

**తాడేపల్లి**

ఏపీలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బుధవారం వైఎస్సార్‌సీపీ తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త ర్యాలీలకు పార్టీలకతీతంగా అంతా కలిసి రావాలని పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. రేపు చేపట్టే ర్యాలీల ద్వారా ప్రజాస్పందనను గట్టిగా వినిపిద్దామన్నారు సజ్జల. ఈ మేరకు మంగళవారం (నవంబర్11వ తేదీ) వైఎస్సార్‌సీపీ ముఖ్యనేతలతో సజ్జల టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. - మిగతా3లో



## ఇస్లామాబాద్‌లో ఆత్మాహుతి దాడి

- ఇస్లామాబాద్ జ్యుడీషియల్ కాంప్లెక్స్ వద్ద భారీ పేలుడు
- ఈ ఘటనలో 12 మంది మృతి, 20 మందికి పైగా గాయాలు
- మృతుల్లో అత్యధికులు న్యాయవాదులేనని గుర్తింపు
- గ్యాస్ సిలిండర్ పేలుడా, ఆత్మాహుతి దాడా అనే కోణంలో దర్యాప్తు
- దక్షిణ వజీరిస్థాన్‌లో కేడెట్ కాలేజీపై టీటీపీ దాడి విఫలం
- ఈ దాడితో తమకు సంబంధం లేదని ప్రకటించిన టీటీపీ


## ప్రమాదంలో ఢిల్లీ.. కేంద్రం కీలక ఆదేశాలు

- పూర్తిగా క్షీణించిన గాలినాణ్యత
- ఢిల్లీ అంటేనే గాలి కాలుష్యానికి మారుపేరుగా మారింది
- చలి కాలంలో ఆ తీవ్రత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు
- ఈ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలి
- తదితర కారణాలతో ఆ ప్రాంతంలో తరచుగా గాలి నాణ్యత క్షీణిస్తూ ఉంటుంది



## సహకార రుణ రంగాన్ని విస్తరించడమే లక్ష్యం

- కేంద్ర మంత్రి అమిత్ షా
- అర్బన్ కో-ఆపరేటివ్ సెక్టార్‌లో ఆర్థిక సంస్థల ద్వారా రుణాలు ఇవ్వడాన్ని పెంచేందుకు ప్రభుత్వం అనేక చర్యలు
- దేశంలోని 2,00,000 కంటే ఎక్కువ జనాభా ఉన్న ప్రతి పట్టణంలో వచ్చే ఐదేళ్లలో ఒక సహకార బ్యాంకు ఏర్పాటు
- గత రెండేళ్లలో ప్రభుత్వం ఎన్‌పీఏను 2.8 శాతం నుంచి 0.6 శాతానికి తగ్గించేందుకు ఎన్నో చర్యలు తీసుకుంది



## కర్నూలు విమానాశ్రయంలో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు

- రాష్ట్ర వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్, పశు సంవర్ధక, డైరీ అభివృద్ధి, మత్స్య శాఖా మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు
- ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణం, పాలసీలను అమలుచేయడం వల్ల పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు
- కర్నూలు ఎయిర్పోర్ట్ లో మెఘ్ స్టార్ ఏవియేషన్స్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేయడం జరుగుతోంది



**కర్నూలు**

పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా కృషిచేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్, పశు సంవర్ధక, డైరీ అభివృద్ధి, మత్స్య శాఖా మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా 50 ఎంఎస్‌ఎంఈ పార్కులకు కనిగిరి నుంచి ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో భాగంగా కర్నూలు ఎయిర్ పోర్ట్ లో ఏర్పాటు చేస్తున్న ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ను ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కర్నూలు ఎయిర్పోర్ట్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి - మిగతా3లో




## బిహార్‌లో ఎన్‌డీఏ జయకేతనం

- ఎన్డీఏ కూటమినే అధికారం చేపట్టబోతున్నట్లు మెజార్టీ సర్వేలు వెల్లడి
- పీపుల్స్ సర్వే, టైమ్స్ నౌ, ఆపరేషన్ చాణక్యలు ఎన్డీఏకే పట్టం
- ఎన్డీయే కూటమికి 46.2 శాతం ఓట్లు
- మహాఘట్ బంధన్ కు 37.9 శాతం
- నూతనంగా స్థాపించిన జన్ సూరాజ్ పార్టీకి 9.7 శాతం

## సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును స్థాపించాల్సిన సమయం ఆసన్నమైంది

- తిరుపతి లడ్డూ కేవలం తీపి కాదు.. ఇది ఒక ఉమ్మడి భావోద్వేగం
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- తిరుపతి లడ్డూని అప్యాయంగా స్నేహితులు, కుటుంబ సభ్యులకు పంపిణీ చేస్తాం
- తిరుపతి లడ్డూని ఇలా అందజేయడం వల్ల హిందువుల సమష్టి విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది
- సనాతర ధర్మ పరిరక్షణ కోసం ఓ ప్రత్యేక బోర్డు అవసరం
- లౌకికతత్వం రెండు వైపులా ఉండాలి
- హిందువుల విశ్వాసంపై రక్షణ, గౌరవంపై చర్చించాల్సిన అవసరం ఉంది



**అమరావతి**

సనాతర ధర్మ పరిరక్షణపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సనాతర ధర్మ పరిరక్షణ కోసం ఓ ప్రత్యేక బోర్డు అవసరమని పవన్ కళ్యాణ్ సూచించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు డిప్యూటీ సీఎం. ప్రపంచవ్యాప్తంగా హిందూ సమాజానికి, తిరుమల తిరుపతి దేవస్థానం ఒక తీర్థయాత్ర కేంద్రం కంటే - మిగతా3లో



## బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్

- ఆరుగురు మావోయిస్టుల మృతి
- ఈ సమయంలో అక్కడ దాక్కున్న మావోయిస్టులు కాల్పులు జరిపారు
- భద్రతా దళాలు దీటుగా బదులిచ్చాయి
- సెర్చ్ ఆపరేషన్ సమయంలో సంఘటనా స్థలంలో ఆరుగురు మావోయిస్టుల మృతదేహాలను గుర్తింపు

# పెట్టుబడులకు ఏపీ స్వర్గధామం

-మొదటిపేజీ తరువాయి

యూనిట్లను కూడా సీఎం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమం అనంతరం పలు జిల్లాల పారిశ్రామికవేత్తలతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

**పెట్టుబడులకు ఏపీ స్వర్గధామం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని చంద్రబాబు అన్నారు. "ఈ రోజు 99 కంపెనీలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసుకుంటున్నాం. వీటి ద్వారా రూ.2.65 లక్షల కోట్ల పెట్టుబడులతో 2 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. జనవరి నాటికి మరో 70 ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభిస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే మా లక్ష్యం" అని సీఎం వివరించారు. టెక్నాలజీ భవిష్యత్తును శాసిస్తుందని, అందుకే అమరావతిలో జనవరికి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. సౌర విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్, బయో ఫ్యూయెల్ ప్లాంట్ల ఏర్పాటుతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తామన్నారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, త్వరలోనే సెమీ కండక్టర్ పరిశ్రమ ఏర్పాటు కానున్నట్లు వెల్లడించారు. ఈ నెల 14, 15 తేదీల్లో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలు కుదుర్చుకోనున్నామని, తద్వారా 8 లక్షల ఉద్యోగాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

**గత పాలనపై తీవ్ర విమర్శలు**

గత ప్రభుత్వ హయాంలో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం విడిచి పారిపోయారని, పరిశ్రమలు మూతపడ్డాయని చంద్రబాబు విమర్శించారు. "గతంలో పారిశ్రామికవేత్తలు 'ఛలోఛలో' అంటూ రాష్ట్రం నుంచి వెళ్లిపోతే, ఇప్పుడు 'భలేభలే' అంటూ తిరిగి వస్తున్నారు. విశాఖకు గూగుల్ సంస్థ లక్ష కోట్ల పెట్టుబడితో వస్తోంది. ఇదే మా ప్రభుత్వంపై ఉన్న నమ్మకం" అని అన్నారు. గత పాలకులు పీపీఏలు రద్దు చేసి, విద్యుత్ వాడకుండానే రూ.9 వేల కోట్లు చెల్లించారని, ఆ డబ్బు ఉండి ఉంటే ఎన్నో ప్రాజెక్టులు పూర్తయ్యేవని ఆవేదన వ్యక్తం చేశారు.




ధ్వంసమైన ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం ఏ పాలసీ తెచ్చినా దేశంలో మొదట అమలు చేసేది ఏపీనే అని స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పూర్తి సహకారం అందిస్తుండగా, మంత్రి లోకేశ్ పట్టువదలని విక్రమార్కుడిలా పనిచేస్తున్నారని ప్రశంసించారు.

**సంపద సృష్టి.. ప్రజల భాగస్వామ్యం**

రాష్ట్రంలో సంపద సృష్టించి, అందులో ప్రజలందరినీ భాగస్వాములను చేస్తామని చంద్రబాబు పునరుద్ఘాటించారు. "ఆలోచనలే ఇప్పుడు ఆస్తి. లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. రైతులు కూడా ఎఫ్‌పీఓలు ఏర్పాటు చేసుకుని పారిశ్రామికవేత్తలుగా మారాలి," అని పిలుపునిచ్చారు. ఎంఎస్ఎంఈల ద్వారానే 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయించామన్నారు. రామాయపట్నం పోర్టు సమీపంలో బీపీసీఎల్ సంస్థ లక్ష కోట్ల పెట్టుబడితో రిఫైనరీ ఏర్పాటు చేస్తోందని, పోర్టులను అభివృద్ధి చేసి రాష్ట్రాన్ని ఈస్ట్ కోస్ట్ లాజిస్టిక్స్ హబ్‌గా మారుస్తామని తెలిపారు. 15 శాతం వృద్ధి రేటు సాధించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

**వెనుకబడిన ప్రాంతాలకు పెద్దపీట**

వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి పరిశ్రమలు, సాగునీరు అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. "2026 నాటికి వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రకాశం జిల్లాకు నీళ్లిస్తాం. కనిగిరి ఇకపై కనకపట్నం అవుతుంది. కరవు పీడిత ప్రాంతాలైన కనిగిరి, యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గాలకు గోదావరి జలాలను కూడా తీసుకొస్తాం. 2019లో మేం అధికారంలోకి రాకపోవడం వల్లే ఈ ప్రాజెక్టు ఆలస్యమైంది," అని అన్నారు. భవిష్యత్తులో ప్రజలకు ఇలాంటి కష్టాలు రాకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# 35 శాతం ఎమ్మెల్యేలు గీత దాటేసారా

**విజయవాడ :** తెలుగుదేశం పార్టీ నలభై ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉంది. కానీ గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీలో క్రమశిక్షణ కట్టు తప్పుతుంది. కొత్త వాళ్లను ఎంపిక చేయడం తాను చేసిన తప్పా? అన్న చంద్రబాబు చేసిన వ్యాఖ్యల్లో కొంత మాత్రమే నిజముంది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సమయంలోనూ ఎన్టీఆర్ ఎందరో కొత్త వాళ్లకు రాజకీయంగా అవకాశం కల్పించారు. అప్పుడు కూడా పార్టీ లైన్ ఎవరూ దాటే ప్రయత్నం చేయలేదు. 1995లో చంద్రబాబు పార్టీని తన చేతుల్లోకి తీసుకున్న తర్వాత కూడా తటస్థులంటూ కొత్త వారికి టిక్కెట్లు ఇవ్వడం జరిగాయి. ఆ ప్రయోగమూ విఫలం కాలేదు. కానీ ఎన్నడూ లేని విధంగా ఈసారి మాత్రం ఎమ్మెల్యేలు అందులోనూ కొత్తగా మొదటి సారి గెలిచిన ఎమ్మెల్యేలు మాత్రమే కట్టుతప్పుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. కానీ క్రమశిక్షణ చర్యలను తీసుకునే పరిస్థితుల్లో పార్టీ నాయకత్వం లేదన్నది వాస్తవం. కొలికపూడి శ్రీనివాసరావు నుంచి మొదలుపెడితే ఎవరూ ఏమీ తక్కువ కాదన్నట్లు కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నజీర్ అహ్మద్, తంబళ్లపల్లి ఇన్ ఛార్జి జయప్రకాష్ రెడ్డి ఇలా ఒక్కరు కాదు.. అనేక మంది యువ ఎమ్మెల్యేలు అనేక వివాదాల్లో వరసగా చిక్కుకుంటు న్నారు. మొన్నటి ఎన్నికల్లో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడంతో వాటిని సంపాదించుకునేందుకు తపన పడే వారి సంఖ్య ఎక్కువగా కననపడుతుంది. అందులోనూ ఇసుక, మద్యం వంటి అంశాల్లోనూ ఎమ్మెల్యేల జోక్యం ఉండటంతో అధినాయకత్వానికి తెలిసినా ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. వారిని ఆపడం ఎలాగో తెలుగుదేశం పార్టీ నాయకత్వానికి కూడా అంతు చిక్కని సమస్యగా మారింది. అపార రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు సయితం ఏమీ చేయలని పరిస్థితుల్లో ఉన్నారు.. ఇక తాజాగా 48 మంది ఎమ్మెల్యేలు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల్లోనూ పాల్గొనడం లేదంటే ఏ రేంజ్ లో వారి ధిక్కార స్వరం వినిపపడుతుందో అర్థం చేసుకోవచ్చు. ఎన్నడూ లేనిది తెలుగుదేశం పార్టీలో ఇలాంటి పరిస్థితి రావడానికి నాయకత్వం యాభై శాతం కారణమయితే.. ఎన్నికల్లో పెరిగిపోయిన విపరీతమైన ఖర్చు కూడా మరొక కారణంగా చెప్పాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నెల పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నా 48 మంది ఎమ్మెల్యేలు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారంటే నాయకత్వాన్ని కేర్ చేయకపోవడమేనని స్పష్టంగా అర్థమవుతుంది. ఇది రానున్న ప్రమాదానికి సంకేతాలుగానేన చెప్పాలి. ఉన్న 135 ఎమ్మెల్యేల్లో 48 మంది ఎమ్మెల్యేలంటే 38 శాతం అస్సలు ప్రభుత్వాన్ని పార్టీని పట్టించుకోలేదనే భావించాలి. వీరంతా సొంత పనులు, వ్యాపారాలకు మాత్రమే పరిమితమయ్యారు. టీడీపీకి నిజంగా ఇది వేకప్ కాల్. దీని నుంచి బయట పడకపోతే ఇబ్బందులు తప్పవు. అందుకే చంద్రబాబు నాయుడు సరైన సమయంలో సరైన నిర్ణయం అని నాన్చకుండా సీరియస్ యాక్షన్ దిగాలని పార్టీ క్యాడర్ కోరుకుంటుంది.



**సరైనా సమయంలో సరైన నిర్ణయం**

తిరువూరు వివాదంలో తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ కమిటీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుదే తప్పని తేల్చింది. ఇది ఊహించని విషయమేమీ కాదు. కొలికపూడికి వివాదమూ కొత్తేమీ కాదు. గతంలో అనేక వివాదాల్లో చిక్కుకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెచ్చరించినట్లు వార్తలు వచ్చాయి. చంద్రబాబు హెచ్చరికలంటే ఆయనను దగ్గర నుంచి చూసిన వారికి అందరికీ తెలుసు. చంద్రబాబు నాయుడు హెచ్చరికల కంటే రాజకీయ భవిష్యత్ పైనే ఎక్కువగా హిత బోధ చేయడం అలవాటు. అందుకే కొలికపూడి పెద్దగా పట్టించుకోలేదన్న టాక్ కూడా పార్టీలో వినిపిస్తుంది. అయితే క్రమశిక్షణ కమిటీ ఈ వివాదంలో కొలికపూడి శ్రీనివాసరావుదే తప్పని తేల్చినా ఇప్పటికిప్పుడు చర్యలు తీసుకునే అవకాశాలు ఎంత మాత్రం లేవన్నది వాస్తవం... పోలింగ్ పెరిగితే ఎవరికి లాభం? ఇంకా మూడేళ్ల సమయం... శాసనసభ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉంది. సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంపై సస్పెన్షన్ వేటు వేయడం వేరు. కానీ కొలికపూడి రూటు వేరు. ఆ సంగతి పార్టీలో ప్రతి ఒక్కరికీ తెలుసు. కొలికపూడిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తే మూడేళ్ల పాటు తలనొప్పులు భరించాల్సి ఉంటుంది. అసెంబ్లీలోనూ, బయటా ఆయన వ్యవహార శైలి మారుతుంది. ఆయనను అడ్డుకునే పరిస్థితి ఎవరూ చేయరు. కొలికపూడి శ్రీనివాసరావును సామాజికవర్గంలో చూడకపోయినా, ఆయన రాజకీయాలను లోతుగా అధ్యయనం చేసిన వ్యక్తి అని తెలుసు. ఆయన టీడీపీలో ప్రతి రోజూ ఏదో ధౌంజడ్ వాలాను పేలుస్తూ వెళతాడు. అసలు విషయాలు పక్కదారి పట్టి కొలికపూడి హైలెట్ అయ్యే అవకాశాలున్నాయి. అందుకే చంద్రబాబు నాయుడు సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటానని చెప్పడం వెనక కూడా ఇదే కారణం. వచ్చే ఎన్నికల వరకూ ఓపిగ్గా కొలికపూడి శ్రీనివాసరావును భరించడం తప్ప మరో మార్గం చంద్రబాబుకు లేదు. వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా కొలికపూడికి టిక్కెట్ ఇవ్వకపోవచ్చు. ఆ విషయం కొలికపూడికి కూడా అర్థమయి ఉంటుంది. కానీ ఈ మూడేళ్ల పాటు ఆయనపై పార్టీ ఎటువంటి చర్యలు తీసుకోకుంటేనే ఇద్దరికీ ఉత్తమం అన్న అభిప్రాయం పార్టీలో వ్యక్తమవుతుంది. దూకుడా అధినాయకత్వం నిర్ణయం తీసుకుంటే ఇక కొలికపూడి వేసే సర్జికల్ స్ట్రయిక్స్ ను నిత్యం భరించాల్సి వస్తుంది. అంత సాహసం పార్టీ నాయకత్వం చేయకపోవచ్చు. కాబట్టి కొలికపూడి శ్రీనివాసరావుపై ఇప్పట్లో చర్యలు తీసుకోరన్నది వాస్తవం. అదే సమయంలో వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వరన్నది కూడా అంతే నిజం. అందుకోసమే చంద్రబాబు బహుశా చంద్రబాబు ఆ డైలాగ్ వాడి ఉంటారు. చూడాలి మరి ఏం జరుగుతుందో?

## తీర ప్రాంతాల్లో భారీగా క్లస్టర్లు...

**ఒంగోలు :** ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసింది. తీరం వెంబడి పోర్టులతో పాటు పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఇప్పటికే సేవలు అందిస్తున్న పోర్టులతో పాటు.. నిర్మాణంలో ఉన్న పోర్టుల సమీపంలో పారిశ్రామిక క్లస్టర్ల ఏర్పాటుకి సిద్ధమవుతోంది. ఈ మేరకు పోర్టు ప్రాక్సిమల్ ఏరియాలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 1,220 కోట్లు కేయాయించాలనే ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయి. ఒక్కో పోర్టు సమీపంలో వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు సుదీర్ఘ తీర ప్రాంతం ఉంది. పోర్టులు, అనుబంధ పరిశ్రమలతో లక్షల మందికి ఉపాధి కల్పించే సామర్థ్యం ఈ తీర ప్రాంతానికి ఉంది. అయితే చాలా ప్రభుత్వాలు తీర ప్రాంత అభివృద్ధిపై సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లలేకపోయాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం తీర ప్రాంత అభివృద్ధిపై దృష్టి సారించింది. రాష్ట్రంలోని తీర ప్రాంతంలో పోర్టులు.. వాటికి అనుసంధానంగా పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక రూపొందించింది. తీర ప్రాంతం వెంట జిల్లాల్లో మారిటైం ప్రాజెక్టులు తెచ్చేలా ప్రణాళికలు రూపొందించింది. అందుకోసం పోర్టు ప్రాక్సిమల్ ఏరియా.. అంటే పోర్టు నుంచి కనీసం రెండు మూడు కి.మీ. పరిధిలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడానికి రూ. రూ.1,220 కోట్లతో ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఓడరేవు సమీపంలో జరిగే కార్యకలాపాలకు అనుగుణంగా.. ఆయా క్లస్టర్లు అభివృద్ధి చేయనున్నారు. దాని కోసం పోర్టుకు సమీపంలో ఉన్న ఉప్పు భూములను వినియోగించుకోవాలని భావిస్తున్న ప్రభుత్వం.. ఆ భూములను రాష్ట్రానికి కేటాయించేలా కేంద్రాన్ని కోరాలని ప్రయత్నాలు చేస్తోంది. ఇలాంటి పారిశ్రామిక క్లస్టర్ల అభివృద్ధితో పాటు.. పోర్టు ప్రాక్సిమల్ ప్రాంతంలో ఉన్న గ్రామాలను కలుపుకుని నగరాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ నగరాలకు కావాల్సిన మౌలికసదుపాయాల నిర్మాణానికి.. సాగరమాల 2.0 నిధులు ఉపయోగించుకునేలా ప్రణాళికలు రచిస్తోంది. ఏపీలో ఇప్పటికే విశాఖపట్నం, కాకినాడ, గంగవరం, కృష్ణపట్నంలో పోర్టులు ఉన్న సంగతి తెలిసిందే. వీటికి అదనంగా.. మచిలీపట్నం, రామాయపట్నం, మూలపేట, కాకినాడ సెజ్‌లో కొత్త పోర్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. అంతేకాకుండా నావల్ ఆల్టర్నేటివ్ ఆపరేషన్స్ కోసం రాంబిల్లిలో.. మరో పోర్టును నిర్మిస్తున్నారు.

## కర్నూలు విమానాశ్రయంలో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు

-మొదటిపేజీ తరువాయి

వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, ఆంధ్ర ప్రదేశ్ ఎయిర్పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీణ్ ఆదిత్య, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణం, పాలసీలను అమలుచేయడం వల్ల పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని తెలిపారు. కర్నూలు ఎయిర్పోర్ట్ లో మెల్ స్టార్ ఏవియేషన్స్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎయిర్పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ సహకారంతో ఏర్పాటు కానున్న ఈ సంస్థ ద్వారా వాణిజ్య, ప్రైవేట్ పైలట్ లకు శిక్షణ ఇచ్చే ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ %ణ+జూ% ఆమోదిత కోర్సులు.. కమర్షియల్ పైలట్ లైసెన్స్ ప్రైవేట్ పైలట్ లైసెన్స్ , మల్టీ ఇంజన్ రేటింగ్, ఇన్స్ట్రుమెంట్ రేటింగ్ తదితర కోర్సుల్లో శిక్షణ ఇవ్వనుందన్నారు. మొదటి దశలో రెండు ఎకరాల్లో రూ.100 కోట్లతో ఈ సంస్థ ఏర్పాటవుతోందని, ఈ సంస్థ ద్వారా విమానయాన రంగంలో నైపుణ్య అభివృద్ధికి దోహద పడటమే కాకుండా, రాష్ట్రం పైలట్ శిక్షణలో ప్రముఖ కేంద్రంగా తయారు కానుందని మంత్రి తెలిపారు. ఈ సంస్థ ద్వారా ప్రత్యక్షంగా మొదటి దశలో వంద మందికి ప్రత్యక్షంగా, 250 పరోక్షంగా ఉపాధి లభించనుందని, రెండవ మరింత విస్తరించేందుకు ప్రణాళికలు ఉన్నట్లు మంత్రి తెలిపారు. వచ్చే ఏడాది జూలై నాటికి నిర్మాణాలు పూర్తి చేసి వంద మందికి శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. కర్నూలు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి శర వేగంగా సాగుతోందని తెలిపారు. ఓర్వకల్లు పారిశ్రామిక హక్కు ద్వారా అనేక పరిశ్రమలు, డ్రోన్ సిటీ లాంటి ప్రాజెక్టులు రావడం వల్ల యువతకు విరివిగా ఉపాధి లభిస్తుందని తెలిపారు. కర్నూలు ఎయిర్పోర్ట్ లో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేయడం వల్ల విదేశాలకు పైలట్ ట్రైనింగ్ వెళ్ళే అవసరం తగ్గుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తోందని తెలిపారు. ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు వల్ల విమానయాన రంగ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆంధ్ర ప్రదేశ్ ఎయిర్పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీణ్ ఆదిత్య, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, మెల్ స్టార్ ఏవియేషన్స్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్ కశ్యప్, సెట్కూరు సీఈఓ డా.వేణు గోపాల్, కర్నూలు ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యా సాగర్, డిఐఓ ప్రవీణ్ రెడ్డి, డీఈ అమృత్ తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును స్థాపించాల్సిన సమయం ఆసన్నమైంది

-మొదటిపేజీ తరువాయి

ఎక్కువ అని అభివర్ణించారు. తిరుపతి లడ్డూ కేవలం తీపి కాదని.. ఇది ఒక ఉమ్మడి భావోద్వేగమని ఉద్ఘాటించారు. తిరుపతి లడ్డూని అప్యాయంగా స్నేహితులు, కుటుంబ సభ్యులకు పంపిణీ చేస్తామని చెప్పుకొచ్చారు. తిరుపతి లడ్డూని ఇలా అందజేయడం వల్ల హిందువుల సమష్టి విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోందని ఉద్ఘాటించారు. ప్రతి సంవత్సరం దాదాపు 2.5 కోట్ల మంది భక్తులు తిరుమలను సందర్శిస్తారని నొక్కిచెప్పారు. సనాతన భావాలు, ఆచారాలు ఎగతాళి చేస్తే తనకు ఎంతో ఆవేదన కలిగిందని పేర్కొన్నారు. లౌకికతత్వం రెండు వైపులా ఉండాలని సూచించారు. హిందువుల విశ్వాసంపై రక్షణ, గౌరవంపై చర్చించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సనాతన ధర్మం అత్యంత పురాతనమైనదని ఉద్ఘాటించారు. నిరంతరం అభివృద్ధి చెందుతున్న నాగరికతలలో సనాతన ధర్మం ఒకటని అభివర్ణించారు. హిందువుల కోసం సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును స్థాపించాల్సిన సమయం ఆసన్నమైందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## ప్రజాస్పందనను బలంగా వినిపిద్దాం..

-మొదటిపేజీ తరువాయి

'ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై రేపు గట్టిగా పోరాటం చేద్దాం. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలదలో కేంద్రాల్లో ర్యాలీలను సూపర్ సక్సెస్ చేద్దాం. జగన్ తెచ్చిన వైద్య విప్లవాన్ని చంద్రబాబు నిర్వీర్యం చేశారు. వైద్యవిద్యార్థుల కలలను సాకారం చేయాలన్న గొప్ప సంకల్పం జగన్‌ది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల విషయంలో తెలంగాణను చూసైనా చంద్రబాబు బుద్ధితెచ్చుకోవాలి. వైద్య వ్యవస్థను నిర్వీర్యం చేసిన కూటమి ప్రభుత్వానికి గుణపాఠం చెబుదాం,. ప్రజా స్పందనను బలంగా వినిపిద్దాం. అందరి భాగస్వామ్యం వలనే కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం విజయవంతంగా జరుగుతోంది. చంద్రబాబు ప్రభుత్వం అన్ని పథకాలు నిర్వీర్యం చేసింది. ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదు. అన్ని రంగాలు కుదేలయ్యాయి. రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. విచ్చలవిడిగా అవినీతి పెరిగిపోయింది. చంద్రబాబు ప్రభుత్వంపై దేశంలో ఏ ప్రభుత్వంపై లేనంత వ్యతిరేకత వచ్చింది. రేపటి ర్యాలీలకు పార్టీలకు అతీతంగా కలిసిరావాలి. విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాసంఘాలు, మేధావులు, సామాజిక కార్యకర్తలతో ర్యాలీలు విజయవంతం అవ్వాలి. మనం చేసే ఆందోళనలు, ర్యాలీల గురించి జాతీయస్థాయిలో చర్చ జరిగేలా ఉండాలి. అప్పుడే చంద్రబాబు ప్రభుత్వం దిగివస్తుంది' అని పేర్కొన్నారు.

## ప్రతి మండలంలోనూ 20 నుంచి 30 వర్క్ స్టేషన్లు

**రాజమండ్రి :** ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి మండలంలోనూ 20 నుంచి 30 వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. సోమవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. వర్క్ స్టేషన్ల ఏర్పాటు కోసం ముందుకు వచ్చేవారికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందించాలని ఏపీ కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నారు. ఐటీ, ఐటీ ఆధారిత సంస్థల ఉద్యోగులు వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంలో పనిచేసుకునేందుకు వీలుగా.. ఈ వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ వర్క్ స్టేషన్ల ద్వారా ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ చేసుకునే వెసలుబాటు కలుగుతుంది. అటు వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేసే వారికి ప్రభుత్వం నుంచి సాయం, ఉపాధి లభించనుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి మండలంలో వర్క్ స్టేషన్లు ఏర్పాటుచేయాలని సంకల్పించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సోమవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో డిజిటల్ అనుసంధానమైన స్పేర్ వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రతి మండలంలోనూ 20 నుంచి 30 వరకూ వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ఏపీ కేబినెట్ నిర్ణయించింది. అలాగే వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేసే వారికి ఆర్థిక సాయం కూడా అందించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. కేబినెట్ భేటీలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. మరోవైపు రాష్ట్రంలోనియువతకు వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతున్న సంగతి తెలిసిందే. 18 నుంచి 50 ఏళ్లలోపు ఉండి.. టెక్నాలజీపై అవగాహన, విద్యార్హత కలిగిన వారికి ఈ విధానంలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కౌశలం సర్వే చేపట్టారు. ప్రస్తుతం సర్వే పూర్తవగా.. వివరాలను నమోదు చేసుకున్న వారికి తదుపరి ప్రక్రియ ప్రారంభించనున్నారు. వీరితో పాటుగా.. వివిధ కంపెనీలలో పనిచేస్తూ ఇప్పటికే వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్న వారికిప్రతి మండలంలో వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేసి.. బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ, ఇతరత్రా సౌకర్యాలు కల్పించనున్నారు. ఈ వర్క్ స్టేషన్‌లో కనీసం 20 నుంచి 25 మంది పని చేసుకునేలా సౌకర్యాలు, సదుపాయాలు కల్పిస్తారు. మరోవైపు చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో పనిచేస్తున్న ఐటీ ఉద్యోగుల్లో ఏపీకి చెందిన వారు చాలా మంది ఉంటున్నారు. మారుమూల గ్రామాల నుంచి పట్టణాల వరకూ ఏపీకి చెందిన యువత ఐటీ ఉద్యోగాలు చేస్తున్నారు.

అయితే ఇలాంటి వారు ఇంటి నుంచి పనిచేసేలా వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేస్తే.. వారికి ఇంటి అద్దె, రవాణా, ఇతర ఖర్చులు తగ్గటంతో పాటుగా ఆయా కంపెనీలకు నిర్వహణ ఖర్చులు తగ్గుతాయని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ వర్క్ స్టేషన్ల ఆలోచన చేశారు. ఇవి కార్యరూపం దాల్చిన తర్వాత.. ప్రభుత్వం ప్రైవేటు ఐటీ, ఇతర సంస్థల యాజమాన్యాలతో చర్చలు జరపనుంది. ఇవి అమల్లోకి వస్తే అటు ఉద్యోగులతో పాటుగా.. ఏర్పాటు చేసే వారికి కూడా ఉపాధి, ప్రభుత్వ సాయం అందుతుంది.

# జిల్లా ఎస్పీ మరియు సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ గారితో కలిసి సీఎం గారి సభా ప్రాంగణాన్ని పరిశీలించిన టిడిపి నాయకులు



మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి





**చిన్నమండెం నవంబర్ 11 ప్రజా జ్యోతి** ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు చిన్నమండెం మండలం, దేవగుడిపల్లి గ్రామంలో లబ్ధిదారులకు ఇల్లులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని,బహిరంగ సభ జరిగే ప్రదేశాన్ని అధికారులు కూటమి నాయకులతో కలిసి పరిశీలించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సోదరుడు నియోజకవర్గ టిడిపి నాయకులు లక్ష్మీప్రసాద్ రెడ్డి.. ఈ సందర్భంగా మాట్లాడుతూ సభకు వచ్చే ప్రజలకు భోజన సదుపాయం మరియు పార్కింగ్ స్థలాన్ని పరిశీలించి,హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు.. కావున ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి మరియు కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా ఎస్పీ ధీరజ్ కనుబిల్లి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, రాజంపేట సబ్ కలెక్టర్,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు..

# బిహార్‌లో ఎన్‌డీఏ జయకేతనం




బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎగ్జిట్ పోల్స్ సర్వేలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. వీటిలో ఎన్డీఏ కూటమినే అధికారం చేపట్టబోతున్నట్లు మెజార్టీ సర్వేలు వెల్లడించాయి. పీపుల్స్ సర్వే, టైమ్స్ నౌ, ఆపరేషన్ చాణక్యలు ఎన్డీఏకే పట్టం కట్టాయి.

**పీపుల్స్ పల్స్**

బిహార్‌లో ఎన్‌డీఏ జయకేతనం

బిహార్ లో బీజేపీ, జేడీయూ(యూ) నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమి భారీ మెజారిటీతో అధికారం చేపట్టే అవకాశాలు ఉన్నట్లు పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్ సర్వేలో వెల్లడయింది.

ఎన్డీయే కూటమి దాదాపు 8.3 శాతం ఓట్ల ఆధిక్యంతో మహాఘట్ బంధన్ మీద పైచేయి సాధించినట్లు పీపుల్స్ పల్స్ సర్వేలో వెల్లడయ్యింది. నితీష్ కుమార్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మహిళా రోజ్‌గార్ యోజన పథకం కింద కోటి 25 లక్షల మంది మహిళలకు రూ.10 వేల నగదు పంపిణీ చేయడం ఎన్డీఏ భారీ మెజారిటీ సాధించడానికి దోహదపడింది.

ఎన్డీయే కూటమికి 46.2 శాతం ఓట్లు, మహాఘట్ బంధన్ కు 37.9 శాతం, నూతనంగా స్థాపించిన జన్ సురాజ్ పార్టీకి 9.7 శాతం, ఇతరులకు 6.2 శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉంది ఈ సర్వే ఫలితాల్లో మూడు శాతం 'ప్లస్ ఆర్ మైనస్' ఉండే అవకాశాలు ఉంటాయి

243 స్థానాలు ఉన్న బిహార్ శాసనసభలో అధికారం చేపట్టడానికి మ్యాజిక్ ఫిగర్ 122 కాగా, ఎన్డీయే కూటమికి 133–159 స్థానాలు, మహాఘట్ బంధన్ కూటమికి 75–101 స్థానాలు, ఇతరులకు 2 నుంచి 8 స్థానాలు, నూతనంగా ప్రారంభించిన జన్ సురాజ్ పార్టీకి 0–5 స్థానాలు వచ్చే అవకాశం ఉంది

**టైమ్స్ నౌ**

ఎన్డీయే 135–150 సీట్లు
మహాఘట్ బంధన్ 83–105 సీట్లు
జన్ సురాజ్ పార్టీ (ప్రశాంత్ కిషోర్ పార్టీ)–1 సిటు
ఇతరులు 3–6 సీట్లు

**దైనిక్ భాస్కర్**

ఎన్డీయే 145–160 సీట్లు
మహాఘట్ బంధన్ 79–91 సీట్లు
జన్ సురాజ్ పార్టీ (ప్రశాంత్ కిషోర్ పార్టీ)–0 సిటు
ఇతరులు 5–10 సీట్లు

**ఎస్ఏఎస్ గ్రూప్**

ఎన్డీయే 126–130 సీట్లు
మహాఘట్ బంధన్ 106–110 సీట్లు
జన్ సురాజ్ పార్టీ (ప్రశాంత్ కిషోర్ పార్టీ)–7–10 సిట్లు
ఇతరులు 4–6 సీట్లు

# జడ్జీలపై ఆరోపణలు చేయడం ట్రెండ్‌గా మారింది



**న్యూఢిల్లీ:** తమకు అనుకూలంగా తీర్పులు రాని పక్షంలో లాయర్లు, కక్షిదారులు న్యాయమూర్తులపై అవమానకరమైన, అశ్లీలతతో కూడిన ఆరోపణలు చేయడం నేడు ట్రెండ్‌గా మారిపోయిందని సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఇలాంటి పరిణామాలు న్యాయవ్యవస్థ సమగ్రతను తీవ్రంగా దెబ్బతీస్తాయని, వీటిని అడ్డుకోవాలనిప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం వ్యాఖ్యానించింది. తెలంగాణకు చెందిన కక్షిదారు పెద్ది రాజు, అతడి తరఫున వాదించిన ఇద్దరు లాయర్లపై ధిక్కార చర్యలను నిలిపివేస్తూ ఈ మేరకు పేర్కొంది. ఈ ముగ్గురూ తెలంగాణ హైకోర్టుకు క్షమాపణలు చెప్పడం, న్యాయస్థానం అంగీకరించడం జరిగినందున మళ్లీ విచారణ అవసరం లేదని తెలిపింది. అదేవిధంగా, న్యాయస్థానపు అధికారులుగా ఉన్న లాయర్లు ఈ కోర్టు లేదా ఏ హైకోర్టు న్యాయమూర్తులపై అయినా ఆరోపణలు చేసే పిటిషన్‌దారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. తెలంగాణ హైకోర్టుకు చెందిన జస్టిస్ మౌసుమి భట్టాచార్యపై పెద్ద రాజు, అతడి ఇద్దరు లాయర్లు అనుచిత వ్యాఖ్యలు చేయడం వివాదం రేపింది.

**న్యాయవ్యవస్థలో ఏఐపై మార్గదర్శకాలు: సుప్రీం**

కృత్రిమ మేధ(ఏఐ) సాంకేతికత దుర్వినియోగం అవుతుండటంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్ ఆందోళన వ్యక్తం చేశారు. కోర్టు గదిలో విచారణ జరుగుతున్న సమయంలో తనపై ఓ లాయర్ షూ విసిరేసిన ఘటనను తప్పుగా చూపిస్తున్న ఒక మార్ఫింగ్ వీడియో సోషల్ మీడియాలో ప్రచారమవుతున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. న్యాయవ్యవస్థలో ఏఐ వినియోగంపై మార్గదర్శకాలు జారీ చేయాలంటూ అభినవ్ శ్రీవాస్తవ అనే లాయర్ వేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఆయనీ వ్యాఖ్యలు చేశారు. ఈ పిటిషన్‌పై రెండు వారాల్లో వాదనలు వింటామన్నారు. వివిధ అంశాలను ఏఐ వ్యవస్థలతో కావాల్సిన విధంగా మల్చుకునే ప్రమాదముందని పిటిషనర్ హెచ్చరించారు. ఏఐ వినియోగంతో అనేక అనూహ్య సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. న్యాయవ్యవస్థ, న్యాయ విధులకు సంబంధించినంత వరకు ఏఐ నిష్పాక్షిక డేటాను కలిగి ఉండాలని, జవాబుదారీతనంతో కూడిన డేటా యాజమాన్యం పారదర్శకంగా ఉండాలని పిటిషన్ పేర్కొంది. లేకుంటే సైబర్ దాడుల ప్రమాదం పెరుగుతుందని హెచ్చరించింది. అక్టోబర్ 6వ తేదీన రాకేశ్ కిశోర్ అనే లాయర్ విచారణ జరుగుతున్న సమయంలో సీజేఐ వైపు షూ విసరడం తీవ్ర కలకలం రేపింది.

# ఇస్లామాబాద్‌లో ఆత్మాహుతి దాడి



పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ భారీ పేలుడుతో దద్దరిల్లింది. మంగళవారం నాడు నగరంలోని జ్యుడీషియల్ కాంప్లెక్స్ సమీపంలో జరిగిన శక్తిమంతమైన పేలుడులో కనీసం 12 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడ్డారు. మృతుల్లో అత్యధికులు న్యాయవాదులేనని పాక్ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఇది ఆత్మాహుతి దాడి అని భావిస్తున్నారు. స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో కోర్టు గేటు వద్ద పార్క్ చేసి ఉన్న ఓ కారులో ఈ పేలుడు సంభవించింది. ఇది అత్యంత రద్దీగా ఉండే సమయం కావడంతో ప్రాణనష్టం ఎక్కువగా జరిగింది. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, కారులోని గ్యాస్ సిలిండర్ పేలడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని భావిస్తున్నా, ఇది ఆత్మాహుతి దాడి అయి ఉండొచ్చని కూడా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ పేలుడు తీవ్రతకు చుట్టుపక్కల పార్క్ చేసిన అనేక వాహనాలు ధ్వంసమయ్యాయి. సుమారు 6 కిలోమీటర్ల దూరం వరకు పేలుడు శబ్దం వినిపించినట్లు స్థానికులు తెలిపారు. "నేను నా కారు పార్క్ చేసి కాంప్లెక్స్‌లోకి వెళుతుండగా, గేటు దగ్గర పెద్ద శబ్దం వినిపించింది. అక్కడ రెండు మృతదేహాలు పడి ఉన్నాయి. అనేక కార్లు మంటల్లో కాలిపోతున్నాయి" అని రుస్తుమ్ మాలిక్ అనే న్యాయవాది ఏఎఫ్‌పీ వార్తా సంస్థకు వివరించారు. ఈ ఆత్మాహుతి దాడిని పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**పెషావర్ తరహా దాడికి కుట్ర భగ్నం**

ఈ పేలుడుకు కొన్ని గంటల ముందే దక్షిణ వజీరిస్థాన్‌లో పాక్ భద్రతా దళాలు ఓ ఉగ్రకుట్రను భగ్నం చేశాయి. వానాలోని కేడెట్ కాలేజీపై తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులు చేయబోయిన దాడిని భద్రతా దళాలు అడ్డుకుని, ఇద్దరు ఉగ్రవాదులను హతమార్చాయి. 2014లో పెషావర్‌లోని ఆర్మీ స్కూల్‌పై జరిగిన తరహా దాడినే పునరావృతం చేయాలని ఉగ్రవాదులు ప్రయత్నించారని పాక్ సైన్యం వెల్లడించింది. ఆనాటి దాడిలో 154 మంది ప్రాణాలు కోల్పోయారు. గత కొంతకాలంగా పాకిస్థాన్ టీటీపీ ఉగ్రవా దుల నుంచి తీవ్ర ముప్పును ఎదుర్కొంటోంది. ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లు అధికారంలోకి వచ్చిన తర్వాత పాక్‌లో టీటీపీ కార్యకలాపాలు పెరిగాయి. టీటీపీ నాయకులకు ఆఫ్ఘనిస్థాన్ ఆశ్రయం కల్పిస్తోందని ఇస్లామాబాద్ ఆరోపిస్తుండటంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి.

## రైతుల భూ వివాదాలకు, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపండి రెవెన్యూ అధికారులకు ఆదేశాలుచ్చిన మంత్రి మండిపల్లి

క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి నవంబర్ 11 ప్రజా జ్యోతి** పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ప్రజల సమస్యలు ,అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గారిని పలువురిని కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు మంత్రి హామీ ఇచ్చారు.. ఈ సందర్భంగా పలువురు అధికారులు నాయకులు దుశాలవ, పుష్పగుచ్ఛమ్మలతో మంత్రి గారిని ఘనంగా సన్మానించారు.

## బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్

ఛత్తీస్‌గఢ్ బీజాపూర్‌లో మంగళవారం మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య భీకర ఎదురుకాల్పులు జరిగాయి. ఇంద్రావతి నేషనల్ పార్క్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగిందని పోలీసులు ధ్రువీకరించారు. ఇప్పటి వరకు ఆరుగురు మావోలు మృతి చెందినట్లుగా పోలీసులు తెలిపారు. ఎన్‌కౌంటర్‌ను బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ ధ్రువీకరించారు. ఇంద్రావతి నేషనల్ పార్క్ ప్రాంతంలో భద్రతా దళాల బృందం నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో పాల్గొందని.. ఈ సమయంలో అక్కడ దాక్కున్న మావోయిస్టులు కాల్పులు జరిపారని.. భద్రతా దళాలు దీటుగా బదులిచ్చాయని ఎస్పీ పేర్కొన్నారు. ఉదయం పది గంటల నుంచి కాల్పులు జరుగుతున్నట్లుగా ఆయన వివరించారు. డీఆర్‌జీ బీజాపూర్, దంతేవాడ, ఎస్‌టీఎఫ్ సంయుక్త బృందాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారన్నారు. సెర్చ్ ఆపరేషన్ సమయంలో సంఘటనా స్థలంలో ఆరుగురు మావోయిస్టుల మృతదేహాలను గుర్తించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఇన్సాస్, స్టెన్‌గన్, 303 రైఫిల్స్‌తో పాటు ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను, ఇతర సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ పీ మాట్లాడుతూ డీఆర్‌జీ, ఎస్టీఎఫ్, బస్తర్ ఫైటర్స్, సీఆర్పీఎఫ్, సీఏఎఫ్ దళాలను చుట్టుపక్కల ప్రాంతాలకు పంపినట్లు ఐజీ పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్‌లో గాయపడ్డ నలుగురు నక్సల్స్‌ను సంఘటనా స్థలంలోనే అరెస్టు చేసినట్లు బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ పేర్కొన్నారు. సంఘటనా స్థలంలోనే వారికి చికిత్స అందించి.. అంబులెన్స్ ద్వారా బీజాపూర్ జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు.

## ప్రమాదంలో ఢిల్లీ.. కేంద్రం కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో వాతావరణ పరిస్థితులు తీవ్ర ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయి. ఈ రోజు ఉదయం గాలి నాణ్యత పూర్తిగా క్షీణించి (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్)లో 425కి చూపించడంతో కేంద్రం తక్షణ చర్యలకు ఉపక్రమించి నిషేదాజ్ఞాలు విధించింది. ఈ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపింది.

**పూర్తిగా క్షీణించిన గాలినాణ్యత**

ఢిల్లీ అంటేనే గాలి కాలుష్యానికి మారుపేరులా మారింది. చలి కాలంలో ఆ తీవ్రత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఢిల్లీలో ఉన్న ప్రత్యేక వాతావరణ పరిస్థితులతో పాటు అధిక స్థాయిలో వాహనాలు వాడడం, పంట వ్యర్థాలను కాల్చివేయడం, తదితర కారణాలతో ఆ ప్రాంతంలో తరచుగా గాలి నాణ్యత క్షీణిస్తూ ఉంటుంది. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం 362 గా ఉన్న గాలి నాణ్యత మంగళవారం ఉదయం మరింతగా క్షీణించి 425కు చేరి తీవ్ర ప్రమాదకర స్థాయికి చేరింది. దీంతో వెంటనే స్పందించిన కేంద్రం పలు నిషేదాజ్ఞాలు జారీ చేసింది.

అత్యవసరమయితే తప్ప నిర్మాణాలు చేపట్టడం లేదా కూల్చివేయడం నిషేదమని తెలిపింది. రాజధాని పరిసర ప్రాంతాలలోని అన్ని మైనింగ్ కార్యక్రమాలను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది.

బీఎస్–3 పెట్రోల్, బీఎస్–4 డిజీల్ వాహనాలు రోడ్లపై తిరగడం నిషేదం.( దివ్యాంగులకు మినహాయింపు)

5వ తరగతి వరకూ పాఠశాలలు హైబ్రీడ్ మోడల్ లో క్లాసులు నిర్వహించాలని తెలిపింది. వీలైతే విద్యార్థులు క్లాసులు ఆన్?లైన్ మోడల్?లో వినాలని సూచించింది.

ఎయిర్ క్యాలిటీ ఇండెక్స్ కొలతలు
స్టేజ్–1 తక్కువ (200–300)
స్టేజ్–2 మరింత తక్కువ (301–400)
స్టేజ్–3 ప్రమాదకరస్థాయి (401–450)
స్టేజ్–4 తీవ్రప్రమాదకరం( 450 ప్లస్)

## ఢిల్లీ పేలుడు కేసు ఎన్ఐఏకి అప్పగింత



రాజధాని ఢిల్లీలో పేలుడుతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. నిత్యం రద్దీగా ఉండే చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలోని మెట్రో స్టేషన్ దగ్గర ఉన్న సుభాష్ మార్గ్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద సోమవారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఇప్పటి వరకూ 12 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 17 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇక ఈ పేలుడు కేసు దర్యాప్తును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు అప్పగించారు. పేలుడు ఘటనపై ఎన్ఐఏ త్వరలో నివేదిక ఇవ్వనుంది. మరోవైపు పేలుడు ఘటనలో మృతుల సంఖ్య పెరిగింది. నిన్న తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఇవాళ మరో ముగ్గురు మరణించినట్లు ఢిల్లీ పోలీసులు మంగళవారం ప్రకటించారు. దీంతో పేలుడు ఘటనలో మరణించిన వారి సంఖ్య 12కి పెరిగింది. ఇదిలా ఉండగా.. పేలుడు ఘటనపై యూఏపీఏ చట్టం కింద ఢిల్లీ పోలీసులు కేసు బుక్ చేశారు. కోత్వాలి పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. యూఏపీఏలోని సెక్షన్ 16, 18 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. భారతీయ న్యాయ సంహిత చట్టం కింద కూడా కేసులు బుక్ చేశారు. ప్రస్తుతం పలు ప్రదేశాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. దేశ రాజధాని హై అలర్ట్‌లో ఉన్నది. ఎయిర్‌పోర్టు, రైల్వే స్టేషన్, బస్ టర్మినళ్ల వద్ద బందోబస్తు పెంచారు.

# స్కూల్ పిల్లలు తోసమాజభాగస్వామ్యం తోనే మలేరియా జ్వరాల నియంత్రణ సాధ్యం

**లక్కిరెడ్డిపల్లి నవంబర్ 11 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి లోని ఏ. పి మోడల్ స్కూల్ నందు సమాజ భాగస్వామ్యం తోనే దోమ కాటు ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు మలేరియా, పైలెరియా, డెంగీ, చికెన్గుణ్య,మెదడువాపు జ్వరాలను నియంత్రణ మరియు వ్యాప్తి ని అరికట్టవచ్చు అని సబ్ యూనిట్ అధికారి జి.జయరామయ్య అన్నారు. జిల్లా మలేరియా అధికారి వారి ఆదేశాల మేరకు గ్రామం లో ఫ్రైడే డ్రై డే లో భాగంగా స్థానిక పి. హెచ్. సి సిబ్బంది తో కలసి డాక్టర్ ఆధ్వర్యంలో ఇంటింటి లార్వా సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్ జి.జయరామయ్య మాట్లాడుచు ఈ ఐదు రకాల జ్వరాలు ప్రజారోగ్యానికి ప్రమాదంమలేరియావ్యాధిని .తీవ్రజ్వరం ,చలి, తలనొప్పి, నీరసం, వాంతులు, వికారం,కనుగుడ్లు పక్కకు తిప్పలేకపోవడం, శరీరం పై దద్దులు,రక్తకణాల సంఖ్య తగ్గిపోవడం, కీళ్లనొప్పులు వంటి లక్షణాలు ఈ జ్వరాలలో కనిపిస్తాయి. వ్యాధి లక్షణాలు ను బట్టి రక్తపరీక్షలు చేయించుకుని,సకాలంలో చికిత్స పొందితే ప్రాణాపాయం ఉండదు అని తెలియజేశారు.నివారణా చర్యలుఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం చెత్త దిబ్బలు ఊరికి దూరంగా వేసుకోవాలి. .పందులను గ్రామానికి 5కి.మీ దూరంగా ఉంచాలి. .ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి .నీటి నిల్వలు పై మూతలు ఉంచాలి..ధోమతెరలు వాడాలి .కిటికీలకు మెష్ కొట్టించాలి..ప్రతీ రోజు సాయంత్రం ఇంటిలో పచ్చి వేపాకు పొగ వేసుకోవాలి. ప్రజలు వేసవిలో నీటి సమస్య వల్ల నిల్వ ఉంచుకోవడం వల్ల దోమలు గుడ్లు పెట్టడం జరుగుతుంది. కావున ఫ్రైడే డ్రైడే తప్పనిసరిగా పాటించాలి. దోమల నిర్మూలన కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ధోమలపై దండయాత్ర విజయవంతం అవుతుంది




అని అన్నారు. ఈ కార్యక్రమం లో పి. రవీంద్ర సి హెచ్ ఓ కె. శివశంకర్ రెడ్డి న్ ఎస్ ఎస్ ప్రోగ్రాము ఆఫీసర్.ప్రదీప్. పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**
**యువతకు సొంత ఊర్లోనే ఉద్యోగ అవకాశాలు**
**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**
**శిబ్యాల గ్రామంలో 'పరిశ్రమలు - ఉపాధి కల్పన' వర్చువల్ కార్యక్రమం**






**రాయచోటి, నవంబర్ 11 ప్రజా జ్యోతి** సంక్షేమం, అభివృద్దే ప్రభుత్వ లక్ష్యంగా స్థానిక వనరులతో సంపదను సృష్టించే ప్రణాళికలు, ముందుచూపుతో రాష్ట్ర ముఖ్యమంత్రి ముందుకు వెళుతున్నారని..రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా 17 జిల్లాలలోని 50 ఎంఎస్ఎంఈ పార్కుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. జిల్లా నుండి ఈ కార్యక్రమానికి రాయచోటి మండలంలోని శిబ్యాల గ్రామంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూగత ప్రభుత్వం పెన్షన్లు, ఉచిత బియ్యం, అమ్మ ఒడి వంటి సంక్షేమ పథకాలపై మాత్రమే దృష్టి సారించి, అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రస్తుత మన ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కేవలం సంక్షేమమే కాకుండా, అభివృద్ధిని కూడా చేసి చూపిస్తోందన్నారు. ప్రజలకు నిత్య అవసరాల కల్పనే కాకుండా, ఉద్యోగ కల్పన ద్వారా వారికి సాధికారత కల్పించడంపై దృష్టి సారించిందనీ తెలిపారు.మన నియోజకవర్గంలో మన రాయచోటి లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం ముఖ్యంగా మన బిడ్డల భవిష్యత్తు కోసమే మనం కష్టపడి పనిచేస్తున్నాం అన్నారు. ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఒక మహోన్నతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దానిలో భాగంగానే ఈరోజు ఆంధ్రప్రదేశ్లో ఉన్న అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ ఏపీ ఐసీసీ తరఫున ఇండస్ట్రియల్ పార్కులు శంకుస్థాపన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.రాబోయే తరానికి ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు పనిచేస్తామన్నారు. అందులో భాగంగానే ఉపాధి కల్పించాలంటే రాష్ట్రంలో పెట్టుబడులు రావాలన్నారు .పెట్టుబడులు వచ్చినప్పుడే ఇక్కడ ఫ్యాక్టరీలు ఐటీ కంపెనీలు వస్తాయన్నారు.రాష్ట్రవ్యాప్తంగా లక్ష కోట్ల రూపాయలతో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం జరిగిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో కేంద్రంలో నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకునిపోయే కూటమి ప్రభుత్వం ఇక్కడుందన్నారు. దానిలో భాగంగానే ఎన్నో కార్యక్రమాలు చెబుతున్నాం అన్నారు. ముఖ్యంగా ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం అన్నారు. చాలా ప్రభుత్వాలు ఫీజు రీఎంబర్స్మెంట్ పథకాల రూపంలో పిల్లలను చదివించే కార్యక్రమాలు చేస్తున్నాయి కానీ ఉపాధి కల్పన పై దృష్టి సారించడం లేదని వారి తల్లిదండ్రులు అనుకుంటున్నారని అయితే కూటమి ప్రభుత్వం చదువుకునే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం కింద 15000 నగదును అందించిందని తెలిపారు. చదువు పూర్తయిన వారందరికీ ఉద్యోగాలు కల్పన చేసినప్పుడే నిజంగా ఈ చదువుకు సార్థకత ఉంటుందనీ గట్టిగా మన ముఖ్యమంత్రి నమ్మారన్నారు. ఆ సార్థకత రావాలంటే కచ్చితంగా పెట్టుబడులు రావాలన్నారు మన ప్రాంతంలోనే.ఫ్యాక్టరీలు, ఐటీ కంపెనీలు ఇలాంటి పరిస్థితి వస్తేనే మన బిడ్డలకు ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. కాబట్టి ఈ లక్ష్యం కోసం చంద్రబాబు నాయుడు గారు ఆలోచించి ప్రతి ఒక్క నియోజకవర్గంలో పెట్టుబడులు కల్పనకు కృషి చేస్తున్నారన్నారు. గవర్నమెంట్ తరఫున భూములు ఇచ్చి మన ప్రాంతంలోనే ఫ్యాక్టరీలు, ఇండస్ట్రీస్ ప్రారంభమైతే ఇక్కడున్న ప్రజలకే ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆ లక్ష్యంతోనే మన ముఖ్యమంత్రి పనిచేస్తు న్నారన్నారు. మన ప్రాంతాల్లో ఫ్యాక్టరీలు ప్రారంభమైతే ఎన్నో కొత్త విషయాలు నేర్చుకోవచ్చునని స్థానిక అవసరాల నిమిత్తం ఎక్కడికో వెళ్ళకుండా ఇక్కడే తయారు చేసుకుని దాని ద్వారా పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి సాధించవచ్చునని తెలిపారు. బయటి ప్రాంతాలకు వెళ్లకుండా గ్రామాల్లో కూడా పరిశ్రమలు ఏర్పాటు చేయడం వల్ల ఇక్కడున్న మన బిడ్డలకు ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నే లక్ష్యంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రాయచోటి నియోజకవర్గంలో నీటి సమస్యను పూర్తి గా పరిష్కరిస్తామన్నారు. స్కూల్ విద్యార్థులు కూడా పరిశ్రమలు ఉపాధి వంటి అంశాలపై అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి పిలవడం జరిగిందన్నారు. రైతులను ఈ ప్రభుత్వం ఎప్పటికీ విస్మరించదని తెలిపారు. ఈ నియోజకవర్గంలో ప్రభుత్వ యంత్రాంగం అందరం కలిసి దాదాపు 30 కోట్లతో నీటి కోసం ఖర్చుపెట్టి మా వంతుగా కృషి చేశాం అని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో జల్జీవన్ మిషన్ ద్వారా అందరికీ నీరు అందివ్వడం జరుగు తుందన్నారు. మన నియోజకవర్గంలోని ఆరు మండలాలకు 350 కోట్ల రూపాయలతో ఇంటింటికీ నీళ్లు ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. శ్రీనివాసపురం రిజర్వాయర్ నుండి వ్యవసాయానికి సాగునీరు అందివ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 100 ప్రదేశాల్లో పరిశ్రమల యూనిట్లు, ప్రాజెక్టులు ప్రారంభ మయ్యాయి. కొన్ని యూనిట్లు పూర్తయ్యి ప్రారంభం కాగా మరికొన్ని కొత్తగా ప్రారంభమయ్యాయన్నారు.50 కొత్త ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఇవి రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధిలో చారిత్రాత్మక మైలురాయిగా నిలవనున్నాయన్నారు. విశాఖలో భారీ ఇన్వెస్టర్స్ మీట్ త్వరలోనే సిఐఐ ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఒక పెద్ద ఇన్వెస్టర్స్ సమ్మిట్ జరగనుందనీ తెలిపారు.దీనిలో లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు కుదిరే అవకాశం ఉందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి గత ఏడాది నుంచే విస్తృత ప్రణాళికలతో ముందుకు సాగిందన్నారు.భూమి కేటాయింపు, రోడ్లు, విద్యుత్, నీరు, భూ సమీకరణ వంటి మౌలిక వసతుల ఏర్పాటుతో పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పించ బడడం జరుగుతుం దన్నారు. పరిశ్రమలు స్థాపించబడిన ప్రతి ప్రాంతంలోస్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూలీలు, మేస్త్రీలు, వ్యాపారులు అందరికీ లాభం,ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థలో చైతన్యం ఏర్పడేలా మారుతుందని చెప్పారు. యువతకు సొంత ఊర్లోనే ఉద్యోగాలు ఇకపై రాష్ట్ర యువత దూర ప్రాంతాలకు వెళ్లకుండానే తమ సొంత జిల్లాల్లో ఉపాధి పొందగలరని చెప్పారు.గత నెలలో వైజాగ్లో గూగుల్ కంపెనీ రూ.1,30,000 కోట్లతో డేటా సెంటర్ స్థాపనకు ఒప్పందం కుదుర్చుకోవడం రాష్ట్రానికి గర్వకారణమని తెలిపారు.ఇలాంటి పెట్టుబడులు రాకతో ఐటీ, టెక్నాలజీ రంగాలలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరగనుందని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో పారిశ్రామిక పురోగతి ఈరోజు జిల్లా పరిధిలోని సెట్టిగుంట పల్లి, తమ్మలపల్లి గ్రామాల్లో మూడు ఎంఎస్ఎంఈ పార్కుల శంకుస్థాపన జరిగిందన్నారు. వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు భవిష్యత్తులో ఈ జిల్లా రిన్యూవబుల్ ఎనర్జీ, సోలార్ ఎనర్జీ కేంద్రంగా అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.జిల్లా ప్రజలు, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి సహకరిస్తే ఈ ప్రాంతం పరిశ్రమల హబ్గా మారుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు, ఏపిఐఐసి అధికారులు, పారిశ్రామిక వేత్తలు, సంబంధిత అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు







**రాయచోటి, నవంబర్ 11 ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చిన్నమండెం పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేశారు. కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ ఐపీఎస్ గారి పర్యవేక్షణలో, జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారి ఆధ్వర్యంలో మంగళవారం చిన్నమండెం లోని ఏఆర్ కల్యాణ మండపంలో విస్తృత సమీక్షా సమావేశం జరిగింది.ఎస్పీ గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి గారి పర్యటన నేపథ్యంలో బందోబస్తు విధుల్లో ప్రతి ఒక్కరు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. రూట్ మ్యాప్, కాన్వాయ్ మార్గం, హెలిప్యాడ్, లబ్ధి దారుల పక్కా గృహాలు, ప్రజావేదిక, పార్టీ క్యాడర్ మీటింగ్ ప్రాంతాల వద్ద కచ్చితమైన భద్రతా చర్యలు చేపట్టాలి" అని సూచించారు.పోలీసు అధికారులు, మఫ్టీ పోలీసులు, స్పెషల్ పార్టీ బృందాలు, బాంబ్ స్క్వాడ్, మరియు పోలీసు జాగిలాల బృందాలు ఒకరితో ఒకరు సమన్వయంతో విధులు నిర్వర్తించాలి.సీఎం భద్రతా బృందంతో కలిసి ఎస్పీ గారు స్వయంగా కాన్వాయ్ రిహార్సల్స్ నిర్వహించి ఏర్పాట్లను పరిశీలించారు. ట్రాఫిక్, పార్కింగ్, ప్రజా రవాణా సదు పాయాలపై ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమన్వయం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో అదనపు ఎస్పీలు శ్రీ యం. వెంకటాద్రి, శ్రీ కె. ప్రకాష్ బాబు, సీఎం సెక్యూరిటీ అధికారి ఎస్ఎస్ఎస్ వి. కృష్ణారావు, రాజంపేట ఏఎస్పీ శ్రీ మనోజ్ రామనాథ్ హెగ్డే, ఐపీఎస్, తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు




**గుంతకల్లు నవంబర్ 11 (ప్రజా జ్యోతి):** భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అలాం నవాజ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ట్రావెల్స్ బంగ్లా వద్ద గల మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అబుల్ కలాం ఆజాద్ దేశానికి చేసిన సేవలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్తీకమాస వనభోజనాలు బంధుమిత్రు సమ్మేళనానికి నాంది గుంతకల్ మండలం ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు నవంబర్ 11 (ప్రజా జ్యోతి):** కార్తీకమాస వనభోజనాలు బంధుమిత్రు సమ్మేళనానికి నాందిఅని గుంతకల్లు మండలం టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి అన్నారు. మంగళవారం పట్టణంలోని నగర ఉత్సవ సమితి కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు హౌసింగ్ బోర్డ్ కాలనీ పార్కు నందు జరిగిన కార్తీక పౌర్ణమి వనభోజన కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర ఉత్సవ సమితి సభ్యులు ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తుంటా రు,ఇంత పెద్ద వయసులోనూ ఎంతో ఉత్సాహంగా కార్యక్ర మాలను ఏర్పాటు చేసి విజయవంతం చేస్తారు. ఈరోజు విశ్వ వసు నామ సంవత్సర రుద్రాభిషేకం మరియు వనభోజన కార్యక్ర మం, సాంస్కృతిక నృత్యాల తో, సాంప్రదాయ ఆటపాట లు, సంగీత కళాకారుల నడుమ మీ అందరితో కలిసి పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి ప్రభు నాయకులు పాల్గొన్నారు.

## గోపవరం గ్రామం లోపొలం పిలుస్తుంది కార్యక్రమం




**గోపవరం నవంబర్ 11( ప్రజా జ్యోతి న్యూస్)** గోపవరం మండలం లోని గోపవరం గ్రామంలో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి విజయరావు ఆధ్వర్యంలో నిర్వహించారు ఆయన పకృతి వ్యవసాయం మీద రైతులతో మాట్లాడుతూ వరి పంటలో ఈ సమయంలో వచ్చే మానిపండు తెగులు గమనించి ముందస్తు చర్యలో భాగంగా విత్తనశుద్ధి చేసిన విత్తనాలు నాటుకోమని తెలపడం జరిగినది, అదే విధంగా రసాయన ఎరువులు వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతులపైన ద్రుష్టి సారించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ లో డెమో బాగంగా ఘన జీవామృతం తయారు చేయించి రైతులకు వివరించడం జరిగింది, ఈ కార్యక్రమం లో ఏఈఓ ఓబయ్య, ఏపిసిఎన్ఫ్ స్టాఫ్ ఓబులేసు, విజయ్ భాస్కర్ రెడ్డి. హాజరయ్యారు.

## మనో బంధు రెస్క్యూ డ్రైవ్ పోస్టర్ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ




**బాపట్ల నవంబర్ 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాష్ట్రవ్యాప్తంగా మానసిక రుగ్మతలతో బాధపడుతూ నిరాశ్రయులుగా తిరుగుతున్న వారిని గుర్తించి చికిత్స అందించి, కుటుంబాలతో కలిపే కార్యక్రమాన్ని చేపట్టిన 'మనో బంధు' ఫౌండేషన్ పోస్టర్ను బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ మంగళవారం ఆవిష్కరించారు.అక్టోబర్ 23 నుంచి నవంబర్ 18 వరకు జరుగనున్న ఈ రెస్క్యూ డ్రైవ్కు జిల్లా పోలీసు శాఖ పూర్తి సహకారం అందించనున్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇలాంటి బాధితుల గురించి సమాచారం లభించిన వెంటనే 'మనో బంధు' సంస్థకు చేరవేసి అవసరమైన వైద్య సేవలు, ఆహారం, వసతి కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిరాశ్రయ మానసిక రోగులను రక్షించడం, చికిత్స అందించడం, తల్లిదండ్రులు బంధువులతో తిరిగి కలపడం అత్యంత మానవతా సేవ అని ఎస్పీ అన్నారు. ఈ ప్రయత్ని సమాజం మొత్తం ప్రోత్సహించాలని ఆయన కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో 'మనో బంధు' ప్రతినిధులు బాల సురేష్, నారాయణ, రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ బి.ఎస్. నారాయణ భట్, 'ఫోరం ఫర్ బెటర్ బాపట్ల' కన్వీనర్ డా. పి.సి. సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 138 వ జయంతి వేడుకలు



**ఆళ్లగడ్డ నవంబర్ 11 ప్రజా జ్యోతి న్యూస్** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు భారత ప్రభుత్వ తొలి విద్యా శాఖ మంత్రి భారతరత్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ గారి 138వ జయంతి వేడుకలను పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవం దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని కెవి సుబ్బారెడ్డి హైస్కూల్లో కరస్పాండెంట్ ఓబన్న ఉపాధ్యాయ బృందం విద్యార్థులతో కలిసి భారతరత్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల అర్పించి భారత్ మాతాకీ జై, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ కి జై, జై భారత్, వందేమాతరం అంటూ నినాదాలతో దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచారు ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ ప్రపంచంలో శక్తివంతమైన ఆయుధం ఒక విద్య దేశం సమాజం బాగుపడాలంటే సంస్కారవంతమైన విద్య ద్వారా సాధ్యమైతుందని ఆచరణ దిశగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ గారు భారత తొలి విద్యాశాఖ మంత్రిగా భారతదేశాన్ని విద్యావంతుల దేశంగా మార్చడానికి ఎన్నో ప్రముఖ విద్యాలయాలను నెలకొల్పిన భారత విద్య సృష్టికర్త మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని జాతీయ విద్యా దినోత్సవం గా జరుపుకుంటున్నారు విద్యా వ్యవస్థలో ప్రాథమిక విద్య ఉన్నత విద్య సెకండరీ విద్య శాస్త్రీయ విద్య వయోజన విద్య బాలికల గ్రామీణ విద్య సాంకేతిక విద్య ఎన్నో రకాల విద్యాసంస్కరణలను ప్రవేశపెట్టిన మహనీయుడు మూలన అబ్దుల్ కలాం ఆజాద్ గారు వారు జర్నలిస్టుగా, రచయితగా, కొత్తగా, బహుభాషా కోవిదుడుగా, స్వాతంత్ర్య సమర యోధుడుగా తత్వవేత్తగా భారతీయుల గుండెల్లో చిరస్మయుడుగా నిలిచిపోయాడు హిందూ ముస్లింల ఐక్యతను స్వాతంత్ర పోరాటంలో ఏకం చేసి వారిలో స్వాతంత్ర కాంచన రగిలించి బ్రిటిష్ వారిని గడగడలాడించిన గొప్ప ధైర్యశాలి మూలన అబ్దుల్ కలాం ఆజాద్ వారు గాంధీతో పాటు సహా నిరాకరణ ఉద్యమం క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని 10 సంవత్సరాలు జైలు జీవితం గడిపిన స్వాతంత్ర్య సమరయోధుడ విద్యాశాఖ మంత్రిగా 11 సంవత్సరాలు దేశ సేవలో విజ్ఞాన జ్యోతిలు వెలిగించిన విద్య వ్యవస్థ సృష్టికర్త మూలన అబ్దుల్ కలాం జీవిత చరిత్ర భావితరాలకు విద్యార్థులకు ఆదర్శం మార్గదర్శకం అని వెల్లడించారు.

# ముఖ్యమంత్రిని కలిసిన మైదుకూరు ఎమ్మెల్యే



**నవంబర్ 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్ర బాబు నాయుడుని అమరావతి నందలి సెక్రటేరియట్ నందు మర్యాదపూర్వకంగా కలిసిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్. ఈ సందర్భంగా ఇటీవల బ్రహ్మంగారిమఠం నందు చేపట్టిన బోగస్ ఆన్లైన్ భూముల గుర్తింపు కార్యక్రమం గురించి చంద్ర బాబు నాయుడుకీ వివరించటం జరిగింది. ఈ సందర్భంగా సంచలన నిర్ణయం తీసుకొని, భూమి లేని నిరుపేదలకు భూమి పంచాలనే నిర్ణయం తీసుకొన్న ఎమ్మెల్యేని ప్రత్యేకంగా అభినందించి, శరవేగంగా ఈ ప్రక్రియ పూర్తి అయ్యేలా కడప జిల్లా కలెక్టర్ ని పర్యవేక్షించాలని ఆదేశించటం జరిగింది. బోగస్ ఆన్లైన్ భూములను వెనక్కి తీసుకొని బ్రహ్మంగారిమఠం మండలానికి అసైన్మెంట్ కమిటీని ఏర్పాటు చేయుటకు ప్రత్యేక అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరగా సానుకూలంగా స్పందించడం జరిగింది. ఆక్రమిత ప్రభుత్వ భూముల్ని వెనక్కి తీసుకొని అర్హులైన పేదలకు ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్ర బాబు నాయుడు చేతుల మీదుగా పట్టాలు అందజేయాలని సంకల్పించిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పని తీరును ప్రశంసించడం జరిగింది. అలాగే మైదుకూరు మున్సిపాలిటీ పర్యటన సమయంలో మైదుకూరు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు నిధులు వెంటనే విడుదల అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి గారిని కోరటం జరిగింది. ఈ సందర్భంగా మైదుకూరు నియోజకవర్గ ప్రజలు ఇరుకారు పంట పండించేందుకు వీలుగా, అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కి మరమ్మత్తు పనులు చేయుటకు నిధులు మంజూరు చేయవలసినదిగా నారా చంద్ర బాబు నాయుడుని కోరగా తక్షణమే సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వటం జరిగింది. వనిపెంట బాలికల గురుకులం స్కూల్ నందు చుట్టూ ప్రక్కన గ్రామాల విద్యార్థినులకు ఉన్నత విద్య అభ్యసించేందుకు వీలుగా బాలికల జూనియర్ కళాశాల ఏర్పాటుకు భవనం అందుబాటులో ఉందని, కేవలం కళాశాల నిర్వహణకు అనుమతులు, సదుపాయాలు కల్పించ వలసినదిగా కోరటం జరిగింది. అలాగే మైదుకూరు నియోజకవర్గం నందు 5 మండలాలు ఉండగా 3 రెవిన్యూ డివిజన్ల పరిధిలో ఉండటం వలన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అన్నిమండలాలు ఒకే రెవిన్యూ డివిజన్ పరిధిలోకి తీసుకొని వచ్చేలా ఉన్నతాధికారులకు ఆదేశించాలని కోరటం జరిగింది. మైదుకూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి, నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరటం జరిగింది. అలాగే బ్రహ్మంగారిమఠం నందు మంజూరు చేయించిన నవోదయ స్కూల్ కి అన్ని రకాల అనుమతులు త్వరగా ఇచ్చి, వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు నవోదయ స్కూల్ అందుబాటులోకి తీసుకొని వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరటం జరిగింది. ఈ సమావేశం నందు ప్రతి విషయాన్నీ క్లుప్తంగా తెలుసుకొని, సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్ర బాబు నాయుడుకి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సంయుక్త సేవా సంస్థ సేవలను అభినందించిన కావలి

ఆర్డీవో, ఎంపీడీవోలు



**కావలి నవంబర్ 11 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** - పీ4 ద్వారా దత్తత తీసుకున్న 24 బంగారు కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, బియ్యం, కూరగాయలు వితరణ - 14 మంది విద్యార్థులకు ఉన్నత విద్య కోసం రూ. 1,44,000 ఆర్థిక సాయం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన పీ4 కార్యక్రమం కింద దత్తత తీసుకున్న 24 బంగారు కుటుంబాలకు సంయుక్త సేవా సంస్థ సభ్యులు నిత్యావసర వస్తువులు, బియ్యం, కూరగాయలు వితరణ చేశారు. నెల్లూరు జిల్లా, కావలి ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆర్డీవో ఎం. సన్నీ వంశీకృష్ణ, ఎంపీడీవో సీహెచ్. శ్రీదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బెజవాడ రవి కుమార్, వారి కుటుంబ సభ్యుల సహకారంతో 14 మంది నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్య నిమిత్తం ఆర్డీవో వంశీకృష్ణ, ఎంపీడీవో శ్రీదేవి చేతుల మీదుగా రూ. 1,44,000 అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఎం. సన్నీ వంశీ కృష్ణ, ఎంపీడీవో సీహెచ్. శ్రీదేవిని సంయుక్త సేవా సంస్థ సభ్యులు సన్మానించారు. అనంతరం, కావలి నియోజకవర్గంలో పీ4 కార్యక్రమం విజయవంతం కావడంలో తమ వంతు పాత్ర పోషిస్తున్న సంయుక్త సేవా సంస్థ సభ్యులను ఆర్డీవో వంశీకృష్ణ ప్రశంసించారు. గత కొన్ని సంవత్సరాలుగా సంయుక్త సేవా సంస్థకు సహాయ సహకారాలు అందిస్తూ, సంస్థను ముందుకు నడిపించడమే కాకుండా, పీ4 కార్యక్రమానికి మరింత తోడ్పాటు అందిస్తున్న డాక్టర్ పి.శ్రీధర్, డాక్టర్ సీహెచ్ విజయ భాస్కర రావు, డాక్టర్ పి.శివప్రసాద్, ఎం.అజిత్ బాబు, పచ్చిపులుసు వెంకన్న, పి.రాజా, పీఐ జాఫర్ ఖాన్, ఎం.చంద్రశేఖర్, పీవీ సాయి తేజతో పాటు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు జి.సురేంద్రను ఆర్డీవో సన్నీ వంశీ కృష్ణ, ఎంపీడీవో శ్రీదేవి అభినందించి, వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని కావలి నియోజకవర్గ యంగ్ ప్రొఫెషనల్, పీ4 కో ఆర్డినేటర్ గుండెమడుగుల సత్యానందం, సీవీఏపీయూ యూనిట్ సభ్యులు విజయవంతంగా సమన్వయపరిచారు. ఈ సందర్భంగా ఆర్డీవో సన్నీ వంశీకృష్ణ మాట్లాడుతూ.. కావలి నియోజకవర్గంలో పీ4 కింద బంగారు కుటుంబాలకు సంయుక్త సేవా సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు. సంయుక్త సేవా సంస్థకు అండగా నిలుస్తూ, అన్ని విధాలుగా మద్దతు ఇస్తున్న దాతలందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్య కోసం రూ. 1,44,000 అందజేసిన డాక్టర్ బెజవాడ రవి కుమార్, వారి కుటుంబ సభ్యులను ప్రశంసించారు. ఎంపీడీవో శ్రీదేవి మాట్లాడుతూ.. సంయుక్త సేవా సంస్థ ద్వారా చేస్తున్న కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామని వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన పీ4 ద్వారా 24 బంగారు కుటుంబాలకు భరోసా కల్పించడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ సభ్యులకు, దాతలకు అభినందనలు తెలిపారు.

## చిన్నారులకు నాణ్యమైన ఆహార పదార్థాలు ఇవ్వాలి....

తహసీల్దార్ ధోని ఆల్ఫ్రెడ్.



**రుద్రవరం నవంబర్ 11 ప్రజా జ్యోతి న్యూస్** అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు నాణ్యమైన ఆహార పదార్థాలను ఇవ్వాలని తాసిల్దార్ ధోని ఆల్ఫ్రెడ్ అంగన్వాడి కార్యకర్తలకు సూచించారు. మంగళవారం మండలంలోని చిన్నకంబలూరు గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడి పిల్లల చదువు, ఆరోగ్యం, వారికి తినిపించే ఆహార పదార్థాలు గురించి విచారించి, బియ్యం, కందిబేడలు, చక్కెర, గుడ్లు నాణ్యత పరిశీలించారు. చిన్నారులకు ఇచ్చే ఆహార పదార్థాలు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. అంగనవాడి కేంద్రంలో 18 మంది పిల్లలు హాజరు కావలసి ఉండగా 10 మంది హాజరు అయ్యారన్నారు. మిగతావారు నిదానంగా వస్తున్నారు. వారి తల్లులను విచారించగా వారు కూడా కేంద్రం సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు

## మదర్ ఇండియా వరల్డ్ రికార్డ్ పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ బిజ్జల నగేష్...



**ఆళ్లగడ్డ నవంబర్ 11 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డకు చెందిన అమ్మ సేవా సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ బిజ్జల నగేష్ మదర్ ఇండియా వరల్డ్ రికార్డ్ పురస్కారం అందుకున్నారు. ఈ మేరకు ఢిల్లీకి చెందిన మదర్ ఇండియా సంస్థ వారు డా.నగేష్ చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి అవార్డును ప్రధానం చేశారు. మంగళవారం ఆళ్లగడ్డకు చెందిన సురేంద్ర సెల్ పాయింట్ ప్రోప్రైటర్ సురేంద్ర చేతల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత నగేష్ ను సురేంద్ర శాలువా, పూలమాలతో సత్కరించి అభినందించారు.

## నెల్లూరు నగర్ సమీపం లో జాతీయ రహదారిపై లారీ బీభత్సం.



**నవంబర్ 11 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )**అతి వేగంగా లారీ ఢీ కొట్టడంతో రోడ్డు పక్కన మొక్కజొన్న కంకులు అమ్మే వ్యక్తి తో పాటు మరో ఇద్దరు మృతి. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు. బైక్ లు, ఓ టాటా ఎస్ ఆటో,చక్రాల బండి ధ్వంస. చెన్నై నుండి విజయవాడ వైపు వెళుతున్న 10 చక్రాల లారీ. ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టిన పోలీసులు. లారీ అతివేగమే ప్రమాదానికి కారణం అని ప్రాథమికంగా గుర్తించిన పోలీసులు.లారీ వేగం దాటికి నుజ్జు నుజ్జు అయిన బైక్ లు,విరిగి పడిన చెట్టు కొమ్మలు. క్షతగాత్రులను దగ్గరలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలింపు.బాదితులు వివరాలు తెలియాల్సి ఉంది.

## చంద్రబాబు నాయుడు చిన్నమండెం పర్యటన నేపథ్యంలో విమానాశ్రయంలో భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించిన కడప జిల్లా ఎస్పీ



**నవంబర్ 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు చిన్నమండెం పర్యటన నేపథ్యంలో కడప విమానాశ్రయంలో భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్. ఈ నెల 12 న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అన్నమయ్య జిల్లా చిన్నమండెం పర్యటన నేపథ్యంలో ఎయిర్ పోర్ట్ లో చేపట్టాల్సిన భద్రతా చర్యలపై మంగళవారం జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పోలీసు శాఖ, ఇతర శాఖల అధికారులతో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ నిర్వహించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్.పి ఆదేశించారు. అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో అదనపు ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కమలాపురం సి.ఐ ఎస్.కె రోషన్, ఆర్.ఐ లు శివరాముడు, సోమశేఖర్ నాయక్, ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ సుజిత్ కుమార్ పొద్దార్, వైద్య, విద్యుత్, అగ్నిమాపక, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో జరిగిన బాంబు పేలుడు దేశ ప్రజల మనసును కలచివేసింది


- కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్



**నవంబర్ 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** నిరపరాధుల ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు నా హృదయపూర్వక సానుభూతి తెలియ జేస్తున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఇలాంటి విషాదాలు మళ్లీ పునరావృతం కాకూడదని దేవుని ప్రార్థిస్తున్నాను. దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం నిలవాలని మనమందరం కోరుకోవాలి. భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం అవసరం. ప్రతి మనిషి ప్రాణం అమూల్యం ు దాన్ని కాపాడటం మన అందరి బాధ్యత. ప్రేమ, శాంతి, ఐక్యతే మన దేశ బలం అని ఆవేదన వ్యక్తం చేశారు.

# భారత దేశ మొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ...

**చాగలమర్రి , నవంబర్ 10( ప్రజా జ్యోతి న్యూస్ )** నవంబర్ 11 న జాతీయ విద్యా దినోత్సవంగా భారత స్వతంత్ర్య సమర ముఖ్య నాయకులలో ఒకరైన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మ దినాన్ని పురస్కరించుకుని అజీం బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ ఎం ఎస్ అన్సర్ బాషా పూల మాలతో ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారు భారత ప్రభుత్వ తొలి విద్యా శాఖా మంత్రి, దేశంలో తొలి ఐ .ఐ టి ని స్థాపించి దేశ యువతకు బంగారు బాట వేసిన విద్యావేత్తగా కొనియాడారు. సార్వత్రిక ప్రాథమిక విద్యను ప్రోత్సహించడానికి పాఠశాల మరియు కళాశాలల నిర్మాణ జాతీయ కార్యక్రమాల రూపకల్పన మరియు పాఠశాలలోకి పిల్లలను మరియు యువకుల నమోదును వ్యాప్తి చేయడంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారు సూత్రధారి అని తెలిపారు. భారత దేశ తొలి విద్యా శాఖా మంత్రిగా గ్రామీణ పేదలు మరియు బాలికలకు విద్యను అందించడంపై ఆయన వైవిధ్యభరితమైన పెద్ద పీట వేశారు. ఒక్క క్షణం కూడా మరిచిపోకూడదు, కనీసం ప్రాథమిక విద్యను పొందడం ప్రతి వ్యక్తి యొక్క జన్మ హక్కు, అది లేకుండా అతను పౌరుడిగా తన విధులను పూర్తిగా నిర్వహించలేడు అని 1948 జనవరి 16



వ తేదీన అఖిల భారత విద్యా సదస్సులో ఆయన ప్రసంగించారు. భారత ప్రభుత్వం, ఆయన మరణానంతరం మౌలానా అబుల్ కాలం ఆజాద్ గారికి 1992 లో భారత రత్న ఇచ్చి గౌరవించిందని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యం.

**భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంత్యోత్సవ సభలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**

**నెల్లూరు, నవంబర్ 11 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** అందరూ విద్యావంతులయితేనే దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంది. విద్యతోనే పేదరికాన్ని దూరం చేయగలమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. మంగళవారం కలెక్టరేట్ శంకరన్ హాలులో భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 137వ జయంతి వేడుక కార్యక్రమం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజంలో పేదరికాన్ని దూరం చేయగలమని, కులం, మతం, వర్గం ఇవేవీ విద్యకు ప్రామాణికాలు కావన్నారు. భారత దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి, భారత రత్న అవార్డు గ్రహీత మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ విద్యకు ఎంతో ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి అని స్వతంత్య సమరయోధులుగా, కవిగా, రచయితగా, పాత్రికేయులుగా, విద్యావేత్తగా ఆయన సేవలు చిరస్మరణీయం అన్నారు. ఆయన జయంతి వేడుకను జాతీయ విద్యా దినోత్సవంగా, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ దినోత్సవంగా జరుపుకోవడం గర్వంగా ఉందన్నారు. ప్రస్తుతం మన దేశ ప్రజలు ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్టమైన సేవలు అందిస్తున్నారంటే అందుకు కారణం విద్యారంగానికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన కృషే అన్నారు. ఆయన కృషి ఫలితంగానే మన దేశంలో విద్యాభివృద్ధి సాధ్యమైందన్నారు. ఎవరూ దొంగిలించలేని స్థిరమైన ఆస్తి విద్య మాత్రమే అని, ప్రతి విజయానికీ నాంది కూడా విద్యనే.. అని కలెక్టర్



సందేశమిచ్చారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ఆజాద్ భారత విద్యా వ్యవస్థకు బాటలు వేసి, సమగ్ర, నాణ్యమైన విద్య అందరికి అందుబాటులో ఉండాలనే దృష్టితో పలు కీలక సంస్కరణలు చేపట్టారన్నారు. విద్య ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమని విశ్వసించిన వ్యక్తి ఆజాద్ అని అన్నారు. విద్యార్థులందరూ ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ భావి భారత పౌరులుగా దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యా రంగం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. తొలుత మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్వో విజయ్ కుమార్, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడి మహమ్మద్ అయుబ్, బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ







**పోడూరు, నవంబర్ 11,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ )** అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల, పాలకొల్లు నందు మంగళవారం, యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ ను నిర్వహించారు. విద్యార్థుల్లో రాగింగ్ దుష్పరిణామాలపై అవగాహన కల్పించడం కోసం, కళాశాలలో స్నేహపూర్వక మరియు భద్రమైన వాతావరణం నెలకొల్పడం మరియు విద్యార్థుల్లో పరస్పర గౌరవం, క్రమశిక్షణ, మరియు సహకార భావన పెంపొందించడం అనే ఉద్దేశంతో ఈ ర్యాలీ నీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ డా వి యామిని, యాంటీ ర్యాగింగ్ కమిటీ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఉషారాణి,ఐ క్యూ ఏ సి కో ఆర్డినేటర్, భద్రాచలం,తెలుగు శాఖాధిపతి డా బూసి వెంకటస్వామి,జూవాలజీ విభాగాధిపతి డా యం రామకృష్ణ, అధ్యాపకులు, డా వి విజయలక్ష్మి, మన్మధరావు, జోష్న, రోహిత్ కుమార్ ,రమేష్ కుమార్,యం శిరీషా,కె రామలక్ష్మి,వంశి సుబ్బరామన్,పార్థసారథి అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# సాగునీరు, స్థానిక సమస్యల పరిష్కారం కై సిపిఎం నిర్వహించే పోరాటాలకు మద్దత్తివ్వండి.

**ఎండి ఆనంద్ బాబు**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**

**ప్రజా జ్యోతి తుగ్గలి** సాగు తాగునీటి సమస్య మరియు స్థానిక సమస్యల పరిష్కారం కై సిపిఎం నిర్వహించే పోరాటాలకు మద్దతు నివ్వాలని, తుగ్గలి మండలం లో 18, 19 న నిర్వహించబోయే జీపు జాతను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎండి ఆనంద్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం తుగ్గలి మండల కేంద్రంలో ఉన్న పాత ఎమ్మార్వో కార్యాలయం వద్ద సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కమిటీ సభ్యులు రంగస్వామి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎండి ఆనంద్ బాబు, మండల కార్యదర్శి శ్రీరాములు, మండల నాయకులు భాస్కర్ రెడ్డి, కొండారెడ్డి, రంగరాజు మాట్లాడారు. మండలంలో ఉన్న 13 చెరువులకు హంద్రీనీవా ద్వారా చెరువులను నింపి, పంట కాలువలను తీయించి రైతులకు సాగునీరు అందించాలని వారు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడంతో పాటు వైద్యశాలలో వసతులను మెరుగుపరచాలని రెగ్యులర్ వైద్యులను, తగిన ఔషధాలను కల్పించాలన్నారు. మండలంలోని గ్రామాల ప్రధాన రహదారులు గుంతల మయంగా ఉన్నాయని వాటి మరమ్మతులు వెంటనే చేపట్టాలన్నారు, కొత్తగా నిర్మిస్తున్న బంగారు గనుల ఫ్యాక్టరీ వద్ద స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని మండలంలో వలసలను నివారించేందుకు ఉపాధి పనులను రెగ్యులర్గా పెట్టాలని వారు కోరారు. మండలంలో ఉన్న అన్ని రకాల సమస్యల పరిష్కారం కోసం 18 19న మండల వ్యాప్తంగా జీపు జాత కార్యక్రమాన్ని నిర్వహించి 20న పత్తికొండ ఆర్డిఓ కార్యాలయం ముందు





మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమం లో ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. సమావేశంలో మండల నాయకులు రామాంజనేయులు, గంగాధర్, ప్రజాసంఘాల నాయకులు వెంకట రాముడు, పెద్ద ఆంజినయ్య, గంగాపతి, కే వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.

## 12న వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమ ర్యాలీ

**- మైదుకూరు మాజీ ఎమ్మెల్యే**

**నవంబర్ 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** వైయస్సార్సీపి అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకగ మైదుకూరు మాజీ ఎమ్మెల్యే,వైస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో మైదుకూరు పట్టణంలోని అంకాలమ్మ గుడి దెగ్గర నుండి భారీ ర్యాలీ అలాగే ఎంపీడీవో కి వినతిపత్రం సమర్పణ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది.ర్యాలీ తేదీ: 12-11-2025 (బుధవారం) సమయం: ఉదయం 9:00 గంటలకు ర్యాలీ వివరాలు:- అంకాలమ్మ గుడి దెగ్గర నుండి ఎంపీడీవో కార్యాలయం




వరకు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలుజి ప్రజా ప్రతినిధులు అనుబంధ సంఘాల అధ్యక్షులు,సభ్యులు, ప్రజలు మరియు విద్యార్థులు, ప్రజా సంఘాల నాయకులుబి పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుకుంటున్నాను.

## కొమ్మనేటూరు గ్రామం నందు 43.10 ఎకరాలలో పార్క్ శంఖు స్థాపన కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ పాశిం సునీల్ కుమార్ గారు,



**గూడూరు నవంబర్ 11 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ) :**శాసన సభ్యులు మాటాడుతూ....ప్రతి నియోజకవర్గంలో ఒక పారిశ్రామిక పార్క్ ను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి గారు పార్క్ లను ఏర్పాటు చేస్తున్నారు. ఆధ్వర్యంలో ఈ రోజు గూడూరు మండలం కొమ్మనెటూరు పంచాయతీ నందు 43.10 ఎకరాలలో పార్క్ ను ఏర్పాటు చేస్తున్నాం. మొదటి ఫేస్ లో 20 ఎకరాలలో 9 కోట్ల 65 లక్షల రూపాయలతో పనులు చేస్తున్నాం. రెండో పేస్ లో 23.10 ఎకరాలలో పనులు మొదలు పెడుతాం అన్నారు. ఇందులో మొత్తం 129 బ్లాక్ లను ఏర్పాటు చేస్తున్నారు. దీని వలన చుట్టూ ప్రక్కల వారికి ఉపాధి అవకాశం కలుగుతుందని అన్నారు.

## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

**అబుల్ కలాం ఆజాద్ ఆలోచనలను ఆదర్శంగా తీసుకోవాలి.**




**పోడూరు, నవంబర్ 11,** ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ). అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాలలో తెలుగు , ఆంగ్ల విభాగాల ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు శాఖాధిపతి డా బూసి వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముందుగా స్వతంత్ర భారత మొదటి విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి కళాశాల అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డా వి యామిని మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ బహుముఖ ప్రజ్ఞశాలని,బహుభాషా కోవిదుడని, స్వాతంత్ర్యం కోసం అనేక ఉద్యమాలలో పాల్గొని జైలు జీవితాన్ని గడిపిన త్యాగశీలని కొనియాడారు. ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.భారత మొదటి విద్యా శాఖామంత్రిగా సమర్ధవంతమైన సేవలు అందించి విద్యా రంగంలో నూతన సంస్కరణలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనిదే అని తెలియజేసారు. అటువంటి మహనీయుని జన్మదినోత్సవాన్ని భారత ప్రభుత్వం జాతీయ విద్యా దినోత్సవంగా ప్రకటించి వేడుకలు జరుపుకోవటం ఆనందదాయకమన్నారు.నేటి యువత అబుల్ కలాం అజాద్ ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఐ క్యూ ఏ సి కో ఆర్డినేటర్ కె భద్రాచలం,జూవాలజీ విభాగాధిపతి డా యం రామకృష్ణ,అధ్యాపకులు డా సిహెచ్ ఉషారాణి,డా వి విజయలక్ష్మి,రోహిత్ కుమార్ రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి దిశగా మట్టపర్రు గ్రామం

**మంత్రి చొరవతో పనులు శరవేగం**

**పోడూరు, నవంబర్ 11,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం మట్టపర్రు గ్రామం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని స్థానిక సర్పంచ్ దొమ్మేటి శ్రీను అన్నారు. గ్రామ ప్రజల దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యకలాపాలు అమలు అవుతున్నాయని ఆయన తెలిపారు . మట్టపర్రులో రోడ్డు నిర్మాణం పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా



ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి కావాల్సిన నిధులను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు ప్రత్యేకంగా కేటాయించడంతో పనులకు ఊపందిందన్నారు. ఇంతవరకు పనులు నిలిచిపోయిన ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి పునఃప్రారంభమైందని,గత 15 రోజులుగా జేసీబీ సహాయంతో గ్రామంలోని ప్రధాన వీధుల్లో కచ్చా డ్రైన్ల నిర్మాణ పనులు చురుకుగా కొనసాగుతోందని ఆయన తెలిపారు.అలాగే నీటి పారుదల మరియు నీరు సాఫీగా వెళ్లే విధంగా సీసీ పైప్ లైన్ వ్యవస్థను ఏర్పాటు చేసే చర్యలు వేగంగా జరుగుతున్నాయని గ్రామ ప్రజల అవసరాలను, ఇబ్బందులను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారం కల్పించేందుకు ఈ పనులు చేపట్టామన్నారు.మంత్రి సహకారం వల్ల నిధుల సమస్య లేకుండా పనులు వేగంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు.

# ఈనెల 20 తేదీన జరుగు మహాధర్నాలను జయప్రదం చేయండి





సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్

**ప్రజా జ్యోతి పత్తికొండ:** పత్తికొండ మండలం గ్రామ సమస్యలను పరిష్కరించాలని ఈనెల 20 తేదీన తలపెట్టిన మహా ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు మంగళవారం స్థానిక ఈశ్వర్ రెడ్డి భవన్లో జరిగిన సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశంలో దస్తగిరి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ హంద్రీనీవా ద్వారా హెసూరు గ్రామం దగ్గర స్లూయిస్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా మద్దికేర మండలం బురుజుల గ్రామం దగ్గర స్లూయిస్ ఏర్పాటు చేసి పత్తికొండ మద్దికేర గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆర్డిఓ ఆఫీస్ ముందు జరిగే కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనేక గ్రామాల్లో సిసి రోడ్లు మంచినీటి సమస్య పత్తికొండ పట్టణం రోడ్ల విస్తరణ కార్యక్రమం చిరకాల వాంచ టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ వివిధ సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన కార్యక్రమంలో ఈనెల 17 18 తేదీలలో జీపు జాత కార్యక్రమం ఉంటుందని గ్రామాల సమస్యలు అధ్యయనం చేసి 20వ తేదీన జరిగే ఆర్టీవో ఆఫీస్ ముందు ధర్నాను అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, సిపిఎం పార్టీ నాయకులు రంగారెడ్డి, గోపాలు, సిఐటియు సెక్రెటరీ ఎం. రవిచంద్ర, ప్రజాసంగాల నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం నరసన్న, భూజులు, పివిఎం నాయకులు కాశి, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి విష్ణువర్ధన్, డివైఎఫ్ఐ నాయకులు దుగ్గన్న, జయప్రకాశ్ రెడ్డి, అల్లిపీర, హమాలి వర్కర్స్ నాయకులు చంద్ర,హుస్సేన్, మహిళ మండలి అధ్యక్షురాలు కృష్ణవేణి, ఐకెపి అధ్యక్షులు పురుషోత్తం, మద్దికేర సి ఐటియు సెక్రెటరీ రాముడు, ఆటో వర్కర్స్ నాయకులు అక్బర్, రైతు సంఘం నాయకులు కారప్ప, తదితరులు పాల్గొన్నారు

# మామిల్లకుంట లో కోటి సంతకాలు, రచ్చబండ కార్యక్రమం

పేద విద్యార్థులకు వైద్య విద్య భారం

వైయస్సార్సీపి జిల్లా కార్యదర్శి మోహన్ రెడ్డి



**ప్రజా జ్యోతి తుగ్గలి,** మండలం పరిధిలోనే మామిళ్ల కుంట గ్రామంలో మంగళవారం సాయంత్రం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేట్ పరం చేయవద్దంటూ స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలతో కలిసి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక వైసిపి నాయకుడు సత్తప్ప ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రవేటీకరణ చేస్తే పేద విద్యార్థులకు వైద్య విద్య భారం అవుతుందని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రవేటీకరణ జరిగితే రూ. 1లక్ష నుంచి రూ. 1.5 లక్షల ఫీజు చెల్లించే వైద్య విద్యార్థులు కోటి రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. కూటమి సర్కార్ పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం చేస్తోందని మండిపడ్డారు. అందువల్ల బుధవారం పత్తికొండ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే శ్రీ దేవమ్మ ఆధ్వర్యంలో జరుగు ప్రజా ఉద్యమం ర్యాలీ లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అంతకు ముందు గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి మెడికల్ కళాశాలలు ప్రవేటీరణ చేస్తే ఎదురయ్యే సమస్యలను ప్రజలకు వివరించి సంతకాలు సేకరించారు. ప్రజలు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు గిరిగేట్ల విష్ణువర్ధన్ రెడ్డి, సురేషు, సి. ఆంజనేయులు, హనుమంతయ్య ,రంగయ్య, జిలాన్, నారాయణ స్వామి, భీమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ గా అనకాపల్లి విజయలక్ష్మి

- గతంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ తో పాటు ప్రస్తుతం టిడిపి మండల మహిళా అధ్యక్షురాలిగా సేవలు
- నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపిన మండల నేతలు ,పట్టణ ప్రజలు

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ , టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మికి సముచిత స్థానం లభించింది. ఇటీవల కూటమి ప్రభుత్వం పలు కార్పొరేషన్లకు డైరెక్టర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ గా అనకాపల్లి విజయలక్ష్మి నియమితులయ్యారు. విజయలక్ష్మి కుటుంబం తెలుగుదేశం పార్టీ స్థాపించిన ఎన్టీఆర్ హయం నుండి నేటి వరకు పార్టీకి ఎనలేని సేవలను అందిస్తున్నారు. తన మామయ్య అయినటువంటి స్వర్గీయ అనకాపల్లి ధర్మారావు గతంలో 1983 నుండి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు, 1968 నుండి ఒక పర్యాయం పొందూరు సర్పంచ్ గా ,కొన్ని పర్యాయాలు వైస్ సర్పంచ్ గా తన జీవితకాలం పార్టీ కోసం,ప్రజల కోసం కృషి చేశారు. అతని తదనంతరం విజయలక్ష్మి 1995 నుండి 2002 వరకు మేజర్ పంచాయతీ సర్పంచ్ గా , వీటితో పాటు రెండు సార్లు టిడిపి మండల మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఈమె టిడిపి మండల.మహిళా అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. ఈమె సేవలకు గుర్తింపుగా కూటమి ప్రభుత్వం విజయలక్ష్మిని రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించడం పట్ల మండల కూటమి నాయకులు , పట్టణ ప్రజలు , నాగవంశ సంక్షేమ సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తన సేవలకు గుర్తింపుగా ఈ పదవి కేటాయించినందుకు ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ కు విజయలక్ష్మి తో పాటు ఆమె కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలతో మరింత మమేకం అవుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు నాగవంశం కమ్యూనిటీ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని ఆమె పేర్కొన్నారు.



# కుష్టు వ్యాధి నిర్మూలన మనందరి ధ్యేయం కావాలి.

**రుద్రవరం నవంబర్ 11 ప్రజా జ్యోతి న్యూస్** మనిషిని శాశ్వత అంగవైకల్యానికి గురిచేసి అతని జీవితానికి పెను శాపంగా పరిణమిస్తున్న కుష్టు వ్యాధిని సమాజం నుంచి సమూలంగా నిర్మూలించడం మన ముకుమ్మడి ధ్యేయం కావాలని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అమర్నాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన లెప్రసీ కేసు డిటెక్షన్ క్యాంపెయిన్ అవగాహన మరియు శిక్షణ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి సోకిన వ్యక్తి సంఘంలో కళ0కానికి తీవ్ర వివక్షతకు గురవుతున్నాడని శాశ్వత అంగవైకల్యం బారిన పడిన యెడల అతని జీవితం నరకప్రాయంగా మారుతుం దన్నారు. ఈ ప్రమాదం నుంచి తప్పించుకోవాలంటే ఈనెల 17 నుంచి 30 వ తారీకు వరకు కుష్టి వ్యాధి సర్వే కోసం ఇంటింటికి రాబోతున్న వైద్య సిబ్బందితో క్షుణ్ణంగా పరీక్షించుకోవా లన్నారు మన చర్మంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు కలిగి ఉండి కనుబొమ్మలు మరియు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం చేతుల నుండి వస్తువులు జారిపోవడం అరిచేతులు అరికాళ్ళలో స్పర్శ కోల్పోవడం కాళ్లకు చెప్పులు జారిపోవడం చల్లని లేదా వేడి వస్తువుల స్పర్శ తెలియకపోవడం చేతి వేళ్ళు కాలి వేళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం కాళ్లు చేతులు తిమ్మిర్లు లేక జోములు కలిగి ఉండటం మొదలగు లక్షణాలు కుష్టు వ్యాధికి సంబంధించినవని ఇలాంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి గారికి చూపించి వ్యాధిని నిర్ధారించుకొని కొంతకాలం పాటు మందులు వాడితే వ్యాధి పూర్తిగా నయమవుతుందని ఎలాంటి భయం అవసరం లేదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రత్నాలు, హెల్త్ సూపర్వైజర్ రసూల్, సిహెచ్ ఓలు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## పరిశ్రమలు - ఉపాధి కల్పన



**నవంబర్ 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు నియోజకవర్గం ఎం ఎస్ ఎం ఇ పార్క్ ను విజయవాడ నుంచి వర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రొద్దుటూరు నియోజకవర్గం ప్రొద్దుటూరు మండల పరిధిలోని చౌడూరు గ్రామం నందు ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పార్క్ ను ప్రాజెక్ట్ 14 కోట్ల వ్యయంతో ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ప్రొద్దుటూరు పురపాలక సంఘం కార్యాలయం నందు పరిశ్రమలు - ఉపాధి కల్పన ఎం ఎస్ ఎం ఈ పార్కును విజయవాడ నుంచి వర్చువల్ గా ప్రారంభించే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమాన్ని ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య,తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి,కడప జిల్లా పరిషత్ సీఈవో, ప్రొద్దుటూరు స్పెషల్ ఆఫీసర్ ఓబులమ్మ,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, ఆర్డీవో సాయిశ్రీ, డి ఎల్ పి ఓ రామాంజనేయులు,ప్రొద్దుటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వద్ది సురేఖ,ప్రొద్దుటూరు ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి,రాజుపాలెం మండలం ఎంపీడీవో రామనాథ రెడ్డి,రెవెన్యూ ఆర్ ఐ నాగమోహన్ రెడ్డి,మెప్మా అధికారులు,మున్సిపల్ కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## విశిష్ట విద్యావ్యత్త మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్





**శిరివెళ్ల నవంబర్ 11 ప్రజా జ్యోతి న్యూస్** సిరివెళ్ల మండల పరిధిలోని ఎర్రగుంట్లలో గల ఎస్ జి టి ఆర్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇంద్రావతి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రిగా కలాం సేవలను కొనియాడారు. డిపార్ట్ ఆఫ్ హిస్టరీ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 11 సంవత్సరాల పాటు కలాం భారత విద్యామంత్రిగా పనిచేశారని, బహుభాషా పండితుడని అన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా బాలు సార్, విజయరేఖ పాల్గొని చక్కని ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులకు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలి..

.. ఎంపీడీవో భాగ్యలక్ష్మి.



**రుద్రవరం నవంబర్ 11 ప్రజా జ్యోతి న్యూస్** విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని ఎంపీడీవో భాగ్యలక్ష్మి మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వహిలకు సూచించారు. మంగళవారం మండలంలోని కోటకొండ గ్రామ సచివాల యమును తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో భాగంగా అన్ని సర్వేలను తనిఖీ చేసి సచివాలయ సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. అనంతరం గ్రామంలోని జడ్పీహెచ్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరును పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనమును అందిస్తున్నారా లేదని స్వయంగా భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు పరిశుభ్రంగా భోజనం తయారుచేసి వడ్డించాలన్నారు. ఆమె వెంట సచివాలయం సిబ్బంది ఉన్నారు.

## బేతంచెర్ల లో జరుగు సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి.



**రుద్రవరం నవంబర్ 11 ప్రజా జ్యోతి న్యూస్** ఈనెల 17 ,18 వ తేదీలలో బేతంచెర్ల లో జరుగు సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టి రామచంద్రుడు సిఐటియు జిల్లా కార్యదర్శి వేన్న బాల వెంకట్ లు పిలుపుని పిలుపునిచ్చారు . మంగళవారం స్థానిక హాస్పిటల్ ఆవరణంలో ఆశ వర్కర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక పోరాటాలను సమీక్షించుకొని రాబోవు 3 సంవత్సరాల కాలంలో కార్మికుల కోసం కార్మిక చట్టాల రక్షణ కోసం పోరాటాలు నిర్వహించేందుకు ఈ మహాసభలు వేదిక అవుతున్నాయని జిల్లా వ్యాప్తంగా 29 మండలాల నుండి సిఐటియు నాయకులు హాజరవుతారని అందుకోసం ఆశ, అంగన్వాడి , మధ్యాహ్న ఏజెంట్స్, స్వచ్ఛభారత్ గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆశ అంగన్వాడి స్వచ్ఛభారత్ గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపీ మాజీ కౌన్సిలర్ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గంగుల నాని



**ఆళ్లగడ్డ నవంబర్ 11 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు (రామలక్ష్మి కొట్టాల) మాజీ కౌన్సిలర్ ముల్లా అల్లాబకాష్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చారు. విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు శ్రీ గంగుల బ్రిజేంద్ర రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ యూనియన్ రాష్ట్ర 15వ మహాసభలను జయప్రదం చేయండి

**యూనియన్ జిల్లా అధ్యక్షుడు కె.నాగేంద్రబాబు**



**బద్వేల్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి న్యూస్)** మంగళవారం నాడు బద్వేలు మున్సిపల్ వర్కర్స్అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులతో గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు కె. నాగేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికుల హక్కుల సాధనకై, సమస్యల పరిష్కారానికై నిరంతరం పాలక ప్రభుత్వాలపై కార్మికుల పక్షాన రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహించి సత్ఫలితాలు సాధించడంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్రంలో అగ్రభాగాన ఉండి ఉద్యోగ- కార్మికుల మన్ననలు పొందుతున్న సంఘం 15వ రాష్ట్ర మహాసభలు నవంబర్ 15 ,16 తేదీలలో ఒంగోలు నగరంలో జరుగుతున్నాయని ఈ మహాసభల సందర్భంగా మొదటి రోజు మహా కార్మిక కళా ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నారని, రెండవ రోజు ఎంపిక చేసిన యూనియన్ నాయకత్వంతో ప్రతినిధుల సభ నిర్వహించి గడిచిన రెండు సంవత్సరాల కాలంలో నిర్వహించిన ఆందోళన పోరాటాలను సమీక్షించి రాబోవు కాలంలో రాష్ట్రవ్యాప్తంగా వేతనాల పెంపుకై 12వ పిఆర్సి సాధన, కార్మిక చట్టాల మార్పు,పని గంటల పెంపు, వర్క్ అవుట్సోర్సింగ్ విధానం, చనిపోయిన మరియు పదవీ విరమణ పొందిన కార్మికుల బిడ్డలకి ఉద్యోగాల కల్పన, గత సమ్మె కాలపు ఒప్పందాల జీవోల జారీకై, కోవిడి -19 అదనపు, క్లప్ కార్మికులకు ఉద్యోగ భద్రత, సిబ్బంది పెంపు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి తీర్మానాలు చేసి భవిష్యత్ ఆందోళన పోరాటాలకు ఈ మహాసభలు వేదిక కాబోతున్నాయని, కావున కార్మికులందరూ పెద్ద ఎత్తున మహాసభల కార్మిక కళా ప్రదర్శనలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ పట్టణ అధ్యక్షుడు నాగరపు సత్యరాజు, కార్యనిర్వాహక అధ్యక్షుడు దియ్యాల హరి, ఉపాధ్యక్షురాలు దియ్యాల దేవమ్మ,కార్యదర్శి పులి శ్యామ్ ప్రవీణ్ కార్మికులు చిన్న రాజు బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ బాంబు ఘటనలో కారకులైన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

**బాంబు ఘటనలో చనిపోయిన మృతులకు సంతాపం తెలిపిన ఆవాజ్ నాయకులు**



**బద్వేల్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పట్టణంలోని ఆవాజ్ కమిటీ కార్యాలయంలో నిన్నటి దినం దేశ రాజధాని ఢిల్లీ ఎర్రకోట సమీపంలో బాంబు పేలుడు ఘటనలో 12 మంది మృతి చెందారు మృతి చెందిన వారికి ఆవాజ్ నాయకులు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షుడు పి,చాంద్ భాషా ,బద్వేల్ పట్టణ ఆవాజ్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు,ఎస్ ,అబ్దుల్ సత్తార్ .ఎస్ అన్వర్ భాష ,లు మాట్లాడుతూ ఢిల్లీ లో బాంబు పేలుడుకు 12 మంది చనిపోయి 24 మంది తీవ్ర గాయాలు కావడం జరిగిందని ఎర్రకోట సమీపంలో ఉన్న వ్యాపార దుకాణాలన్నీ ధ్వంసమయి తీవ్ర నష్టము జరిగిందన్నారు వారందరి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని అలాగే మృతి చెందిన ఒక్కొక్క కుటుంబానికి రెండు కోట్ల రూపాయలు ప్రమాదంలో గాయపడిన బాధితులకు కోటి రూపాయలు ఇవ్వాలన్నారు. బాంబు పేలుడు ఘటనకు కారకులైన ఉగ్రవాదులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉగ్రవాదులను పట్టుకొని కులం మతం అనే బేధం లేకుండా ఎంతటి వారైనా వారిని కఠినంగా శిక్షించాలని ఇలాంటి ఘటనలో దేశంలో ఎక్కడే గాని జరక్కుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి ఉగ్రవాదాన్ని అంతం చేయాలన్నారు ఇలాంటి ఘటనలను భారతీయులందరూ ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు రహీం,కేబి రసూల్, ఖాజా గౌస్,అల్లాబకాష్ ,మహమ్మద్ అలీ, అబ్దుల్లా ,తదితరులు పాల్గొన్నారు.

# ఈదుల దేవర బండ సమీపంలోఎం ఎస్ ఎం ఈ పార్కులను ప్రారంభించిన టిడిపి ఇన్చార్జ్ వైకుంఠ జ్యోతి

**వాల్మీకి పేరడేసన్ చైర్మన్ కప్పట్రాళ్ల బుజ్జమ్మ**

**ప్రజా జ్యోతి దేవనకొండ** దేవనకొండ మండలం ఈదుల దేవర బండ సమీపంలో ఆలూరు నియోజకవర్గం ఇన్చార్జి శ్రీమతి వైకుంఠం జ్యోతి మరియు రాష్ట్ర వాల్మీకి పేరడక్షన్ చైర్మన్ కప్పట్రాళ్ల బుజ్జమ్మ ఎం ఎస్ ఎం ఈ పార్క్ ను వర్చువల్ గా ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా పారిశ్రామిక అభివృద్ధికి ఊతం ఇచ్చే దశగా కీలక అడుగులు వేశారు.ఎంఎస్ఎంఈ పార్కును లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా, రాష్ట్రవ్యాప్తం గా మొత్తం 50 ఎంఎస్ఎంఈ పార్కులకు ఆయన వర్చువల్గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు అని ఆలూరు టిడిపి ఇన్చార్జ్ వైకుంఠ జ్యోతి అన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బుజ్జమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎం ఎస్ ఎం ఈ) స్థాపనను ప్రోత్సహించడం ద్వారా ఉపాధి అవకాశాలను పెంచడం, ఆర్థిక అభివృద్ధిని సాధించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం అని అమె అన్నారు ఈ కార్యక్రమంలో పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బుజ్జమ్మ,సీఐ వంశీనాథ్, మండల తహసిల్దార్ శ్రీ పి సుదర్శన్ , ఎంపీడీవో జ్యోతి, ఆలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రంగడు, వీఆర్వో సూరి, వెలుగు ఏపిఎం లక్ష్మమ్మ, మరియు మండల కన్వీనర్ విజయభాస్కర్ రావు, మరియు సీనియర్ తెలుగుదేశం నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున, సుభాన్, ఆకుల వీరేష్, దేతపల్లె సర్పంచ్ భాస్కర్, చిన్న రామప్ప, మహేశ్వర్ రెడ్డి, పుచ్చారప్ప, మల్లయ్య రామారావు నాయుడు, రాజశేఖర్ గౌడ్, బడిగింజల, రంగన్న, కార్యకర్తలు



పాల్గొన్నారు

# ఘనంగా జరిగిన తెదేపా బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం

**నవంబర్ 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మంగళవారం స్థానిక యర్రగుంట్ల – జమ్మలమడుగు బైపాస్ రోడ్డు లోని భారత్ ఫంక్షన్ హాల్ నందు ప్రొద్దుటూరు, రాజుపాలెం మండలాల బూత్, క్లస్టర్, మండల కమిటీల ప్రమాణ స్వీకారం ఎమ్మెల్యే అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం విధ్వంసం నుండి అభివృద్ధి వైపుకు పయనించడంలో కార్యకర్తలదే కీలక పాత్ర అన్నారు. తాను ప్రజలకు అందుబాటులో వుండే మనిషినని తెలిపారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నిరంతరం రాష్ట్ర అభివృద్ధి, పార్టీ సంక్షేమం కోసం పనిచేస్తున్నారని వివరించారు. ప్రొద్దుటూరు లో పారిశ్రామికీకరణ, యువతను పరిశ్రమల ఏర్పాటు దిశగా ప్రోత్సహించేందుకు చౌడురు గ్రామంలో 70 ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేశారని, రాష్ట్ర వ్యాప్తంగా కూడా సీఎం ఈ ఎంఎస్ఎంఈ పార్క్ లను ఏర్పాటు చేశారని వివరించారు. గత పాలకులు అప్పులు చేయడం, దోచుకోవడమే పరమావధిగా పనిచేస్తే ప్రజలు గుర్తించి వారికి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా కూటమికి పట్టం కట్టారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా దాదాపు 7 కోట్ల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందించానని తెలిపారు. పార్టీ అబ్జర్వర్ ప్రసాద్ రావు మాట్లాడుతూ టిడిపి లో ఒకని ఒరవడి వుందని, ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ కమిటీల ప్రమాణ స్వీకారం పండుగలా నిర్వహిస్తున్నామని వివరించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల కృషి తోనే టిడిపి 2024లో గెలిచి పూర్వ వైభవం సాధించిందని వివరించారు. క్షేత్ర స్థాయి నుంచి కార్యకర్తలు వుండటమే టిడిపి బలమన్నారు. ప్రజా వేదిక కూల్చువేత అమర్ రాజ, కియా, లూలూ మాల్ ను తరిమివేసిన వైసీపీ పాలనలో రాష్ట్రం దివాలా తీసే స్థితిలో వుంటే ప్రస్తుత కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టిందని తెలిపారు. ప్రస్తుత అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే టిడిపి తోనే సాధ్యమని వివరించారు. కాగా కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రాఘవ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘు రామిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సురేష్ నాయుడు, టిడిపి పట్టణ అధ్యక్ష ప్రతిపాదితులు చల్లా రాజగోపాల్ యాదవ్, టౌన్ బ్యాంక్ ఛైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ హుస్సేన్, కొత్తపల్లె సర్పంచి కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, లింగాపురం సొసైటీ ప్రెసిడెంట్ నాగమునిరెడ్డి, విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, టిడిపి నాయకులు కామిశెట్టి బాబు, ఇ.వి.సుధాకర్ రెడ్డి, నల్లబోతుల నాగరాజు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామాలలో పొలం పిలుస్తోంది:

ఏవో శివశంకర్




**యెమ్మిగనూరు నవంబర్ 11(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని ఏనుగుబాల మరియు దైవందిన్నే గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించీన మండల వ్యవసాయ అధికారి ఏవో శివశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు భూమాత రక్షణ కమిటీ గురించి వివరించారు. ఇందులో ముఖ్యంగా రైతులు విచక్షణారహితంగా ఎరువులు వాడటం విచక్షణ రహితంగా పురుగుమందులు వాడడం దీనివల్ల భూమి మరియు వాతావరణం కాలుష్యం అవ్వడమే కాకుండా దిగుబడి చాలా వరకు తగ్గిపోతుంది మరియు విలేజ్ కమిటీలో ఎవరెవరు సభ్యులు ఉంటారు వాటి గురించి వివరించి ఇక్కడ గ్రూపులు కూడా ఏర్పాటు చేయడం జరిగింది, ప్రతి గ్రామంలో భూమాత రక్షణ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుంది.. రైతులందరికీ న్యాచురల్ ఫార్మింగ్ మీద అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ఏఈవోలు నరసింహ,వినోద్,రసూల్ గ్రామ సభ్యులు మరియు రైతులు పాల్గొన్నారు.

## తిరుపాల్ నాయక్‌కి టిడిపి మండల ఎస్టీ సెల్ కన్వీనర్‌గా నియామకం



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి న్యూస్ నవంబర్ 11** చింతకొమ్మదిన్నె మండలంలోని ఏఎల్ కాలనీకి చెందిన తిరుపాల్ నాయక్ తెలుగుదేశం పార్టీ మండల ఎస్టీ సెల్ కన్వీనర్‌గా నియమితులయ్యారు. ఈ విషయాన్ని పార్టీ నాయకులు అధికారికంగా ప్రకటించారు.ఈ సందర్భంగా నేడు కమలాపురం పార్టీ కార్యాలయంలో ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నియామకం సందర్భంగా తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ, “నా మీద నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతలను అప్పగించిన తెలుగుదేశం పార్టీ పెద్దలకు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నర్సింహారెడ్డి గారికి, ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి గారికి, మండల నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు. పార్టీ ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు న్యాయం చేయడానికి కృషి చేస్తాను” అని తెలిపారు.

## ఏపీలో అక్షరాస్యత మెరుగుపరిచేందుకు విద్యాశాఖ మంత్రి కృషి చేయాలి



**నవంబర్ 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** ఏపీలో అక్షరాస్యత మెరుగుపరిచేందుకు విద్యాశాఖ మంత్రి లోకేష్ కృషి చేయాలని ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం కోరారు. మంగళవారం పట్టణంలోని కొత్త కొట్టాల ఉర్దూ హైస్కూల్లో ఎంపీజే ఆధ్వర్యంలో విద్యా దినోత్సవం నిర్వహించారు. ఈ ఆదేశానుసారం ఎంపీజే కూడా విద్యను ప్రోత్సహిస్తూ 9,10 తరగతుల పిల్లలకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చరిత్ర గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు మొదటి, రెండో, ముడవబహుమతి గా హాట్ బాక్స్ లు 6 మంది కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం అయూబ్ ఖాన్ మాట్లాడుతు దేశంలో అక్షరాస్యతలో మిజోరం 98.2% మొదటి స్థానంలో ఉండగా ఆంధ్రప్రదేశ్ 72.6% చివరి స్థానంలో ఉండడంతో ఆందోళన వ్యక్తం చేశారు ఈ విషయంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకొని రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో పెట్టాలని కోరారు పిల్లలకు విద్య యొక్క ప్రాముఖ్యత అలాగే చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని విద్య యొక్క లాభాలను పిల్లలకు వివరించారు భవిష్యత్తులో విద్యలో రాణించి దేశానికి సేవ చేయాలని మరో మౌలానా అబుల్ కలాం ఆజాద్, అబ్దుల్ కలాం ఆజాద్ లాగ ఎదగాలని సూచించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ఎంఈఓ 2 శోభారాణి మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితుల్లో అమ్మాయిలు ముందంజలో ఉన్నారు. చదువులో అబ్బాయిలు వెనుకబడి ఉన్నారు. భవిష్యత్తులో అబ్బాయిలు కూడా విద్యలో రాణించాలని పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి మాట్లాడుతూ మౌలాన అబుల్ కలాం ఆజాద్ దేశానికి సేవ చేసిన సేవలను పిల్లలకు వివరించారు చివర్లో స్కూల్ హెడ్మాస్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ ఎంపీజే సంస్థ వారు చెప్పినట్లు మీరు విద్యలో రాణించి స్కూల్ కు మంచి పేరు తీసుకురావాలని మౌలాన అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు గుర్తింపుగా ఎంపీజే వారు ఈ కార్యక్రమాన్ని చేయడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాష, ఉపాధ్యక్షుడు నజీర్, కార్యదర్శి రఫీ,సభ్యులు ముక్తార్ ఫరహాన్ కోశాధికారి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పేలుడు ఘటన అత్యంత బాధాకరం

**– కడప కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జ్ మూసాని శ్రీనివాస్ రెడ్డి**



**నవంబర్ 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** దేశ రాజధానిలో చోటుచేసుకున్న పేలుడు వార్త అందరినీ విషాదంలో ముంచింది. నిరపరాధుల ప్రాణాలు కోల్పోవడం మనసును ముక్కలుచేసింది. ఆ కుటుంబాలు ఎదుర్కొంటున్న వేదనను మాటల్లో చెప్పలేము. వారికి నా ప్రగాఢ సానుభూతి అలాగే మద్దతు తెలియజేస్తున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నాను. ఇలాంటి ఘటనలు ఇక మళ్లీ జరగకూడదు, ప్రతి ప్రాణం విలువైనదే. దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం నిలవాలి, ప్రేమ పుష్పించాలి. ప్రజల భద్రత ప్రభుత్వానికి ప్రధాన కర్తవ్యంగా మారాలి. మన దేశం ఐక్యత, కరుణ, సానుభూతి మీద నిలబడాలి. మనమంతా కలిసే బలమైన భారత్‌ను నిర్మించగలమని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

# గోల్డెన్ నంది అవార్డ్ లను ను అందుకున్న ఎఫ్రాయిము
# గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మరియు చైర్మన్






**తాళ్లపూడి, నవంబర్ 11, ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు నియోజకవర్గం లో ఎఫ్రాయిము గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు అనేక సేవలందిస్తున్నతాళ్లపూడి మండలం పోచవరం గ్రామానికి చెందిన క్రీస్తు బోధకులు సామాజిక వేత్త ఎఫ్రాయము ట్రస్ట్ ఫౌండర్ బిషప్ డాక్టర్ గెడ్డం విలియమ్స్ ను మరియు వారి కుమారుడు ఎల్ సి ఓ ఎంఒపియం ఇనర్నేషనల్ మినిస్ట్రీస్ డైరెక్టర్ ఎఫ్రాయిము గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మనష్షేబాబు ను గోల్డెన్ నంది అవార్డు వరించింది. వారి సేవలకు గుర్తింపు గానుహైదరాబాద్ లోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం లో ఏర్పాటు చేసిన మక్ష గ్లోబల్ ఫౌండేషన్ సౌత్ ఇండియా తరపున 2025 వ సంవత్సరానికి గాను ఈ గోల్డెన్ నంది అవార్డ్స్ ను తెలంగాణ రాష్ట్ర మొదటి శాసన సభ స్పీకర్ సిరికొండ మధు సూధన చారి మరియు ప్రముఖ రాజకీయ నాయకులు , సినీ పెద్దల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మనష్షే మాట్లాడుతూ తమ సేవలకు గుర్తింపుగా ఈ అవార్డులు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు రాబోయే రోజుల్లో ప్రజలకు తమ ట్రస్ట్ తరపున మరింత సేవలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యకమానికి బిషప్ కె జోసెఫ్, సువార్త గాయకులు డాక్టర్ గెడ్డం మధుబాబు, టీడీపీ నాయకులు చిలకా శ్రీనివాస్, జి రాహుల్, పి బంగార్రాజు, కె షాజహాన్, కె పాపారావు, కె సుధీర్, మరియు కొడమంచిలి సంతోష్, కె శ్యాంబాబు, పురుషోత్తం,జి జోషి, శాంతరాజు, కొడమంచిలి ఇమ్ము మరియు స్నేహితులు హాజరై గోల్డెన్ నంది అవార్డ్స్ గ్రహీతలు అయిన బిషప్ గెడ్డం విలియమ్స్ కి వారి కుమారుడు డాక్టర్ గెడ్డం మనష్షే కు శుభాకాంక్షలు తెలిపారు

# శిథిలావస్థలో లో లెవెల్ కల్వర్టు
# ప్రమాదం జరిగితే గాని పట్టించుకోరా





.ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**తాళ్లపూడి, నవంబర్ 11, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలంలోని తాడిపూడి- రాగోలపల్లి గ్రామాల మధ్య ఉన్న లో లెవల్ కల్వర్టు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. ఈ కల్వర్టుకు ఇరువైపులా రక్షణ దిమ్మెలు కూడా లేవు కాగా కల్వర్టు మధ్యలో కుంగి గుంతలు పడడంతో వాహనాదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాడిపూడి నుంచి రాగోలపల్లి వెల్లేందుకు దాదాపు చాలా సంవత్సరాల నుండి ప్రజలు ఈ కల్వర్టును ఉపయోగిస్తారు. అయితే వర్షాకాలంలో కొవ్వాడ కాలువ ఉధృతంగా ప్రవహించడంతో మోకాళ్లలోతు పైనే వరద నీరు ఈ కల్వర్టు పై ప్రవహించడంతో గూటాల,పట్టిసం,తాడిపూడి, గ్రామస్తులు గోపవరంలో ఉన్న పరిశ్రమలలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు సుమారు 10 కిలో మీటర్ల మేర దూరం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అంతేకాకుండా ఇదే కల్వర్టుపై వివిధ కాలేజీ మరియు స్కూల్ బస్సులు వ్యవసాయం చేసుకునే రైతులు తమ పొలాలకు వెళ్లాలన్న వ్యవసాయ సామాగ్రిని తీసుకువెళ్లాలన్నా ఈ కల్వర్టు పైనే ప్రయాణం సాగించాల్సి ఉంది అయితే కల్వర్టు శిథిలావస్థకు చేరడంతో ప్రమాదం ఎప్పుడు సంభవిస్తుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రమాదకరంగా ఉన్న లో లెవల్ కల్వర్టు స్థానంలో ప్రభుత్వం కొత్తగా ఎత్తయిన కల్వర్టును ఇరువైపులా రక్షణ దిమ్మెలు తో నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు

# ఎమ్మెల్యే కాకర్ల ఆధ్వర్యంలో అట్టహాసంగా
# టిడిపి రథసారదుల ప్రమాణ స్వీకారం..

ప్రమాణ స్వీకారం చేయించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..

నియోజకవర్గ తెలుగుదేశం నేతల్లో జోష్....

పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పార్టీ పదవుల ద్వారా గుర్తింపు.. ఎమ్మెల్యే కాకర్ల ..

**వింజమూరు నవంబర్ 11 (ప్రజా జ్యోతి న్యూస్)** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కమిటీ అధ్యక్షులు సూచనల మేరకు పండుగ వాతావరణం లో తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో మంగళవారం మండలం, క్లస్టర్, యూనిట్ కమిటీలు అధ్యక్ష కార్యదర్శులు నియామక ప్రమాణ స్వీకార మహోత్సవము ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కంభం విజయరామిరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పి చంచల బాబు యాదవ్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఎల్ సి రమణారెడ్డిలు హాజరయ్యారు. అదేవిధంగా నియోజకవర్గంలోనే 8 మండలాల ముఖ్య నేతలు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.... పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు నాయకులకు పార్టీలో సముచిత స్థానం కల్పించడంలో తెలుగుదేశం ముందుంటుందని తెలిపారు. కార్యకర్తలే పార్టీకి బలమని వారే నిజమైన సైనికులని తెలిపారు. పదవులు పొందిన ప్రతి ఒక్కరు పదవిని అలంకారప్రాయంగా చూడకుండా ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించడంలో ముందుండాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. నేటి నుండి మూడు రోజులపాటు మండల క్లస్టర్ యూనిట్ గ్రామ బూతు కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు పార్టీ సూచించిన నేతలను అఖండ విజయం సాధించేందుకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్టీ రథసారదులుగా తెలుగుదేశం పార్టీని ముందుకు నడిపించాలన్నారు. పార్టీ పదవులను పందారం చేయడంతో నాయకుల్లో జోష్ పెరిగింది. వింజమూరు మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, దుత్తలూరుమండల కన్వీనర్ గా ఉండేల గురువారెడ్డి, వరికుంటపాడు మండల కన్వీనర్ గా చంద్ర మధుసూదన్ రావు, సీతారాంపురం కన్వీనర్ గా చింతల శ్రీనివాసులు, కొండాపురం కన్వీనర్ గా పోలినేని చంద్రబాబు నాయుడు, జలదంకి మండల కన్వీనర్ గా మునగాల తిరుమలరెడ్డి ,అలాగే మండల క్లస్టర్ ఇంచార్జీలుగా సీతారాంపురం తోకల రామచంద్ర, ఉదయగిరి షేక్ రియాజ్, దుత్తలూరు, తాళ్లూరి దయానందం, వరికుంటపాడు, పోక మహేష్ , వింజమూరు చేబ్రోలు వసంతరావు, కొండాపురం పోలినేని రమేష్ , కలిగిరి కల్లూరి చంద్రమౌళి, గంజ%శీ% రాఘవేంద్ర, జలదంకి మందపల్లిమాల్యాద్రి, పూనూరు భాస్కర్ రెడ్డి, కో క్లస్టర్ ఇన్చార్జీలుగా పేరం సుధాకర్ రెడ్డి, మారెళ్ళ మల్లికార్జున, పాములపాటి మాల్యాద్రి, అంబటి శంకరయ్య, నోటి మల్లికార్జున, దివి శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శిలుగా, ముత్తూరు సుమన్ బాబు, పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్, బద్దిపూడి మాచర్ల, జాజుల శివరామయ్య,




చల్లా శ్రీనివాసులు యాదవ్, కందుకూరి వెంకటేశ్వర్లు, వీరితోపాటు మండల పార్టీ ఆర్గనైసింగ్ సెక్రటరీలు, సెక్రటరీలు, కోశాధికారులు, మరియు యూనిట్ ఇన్చార్జిలుగా మరో 95 మంది చేత ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో 8 మండలాల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## న్యాయవాదిపై దాడిని నిరసిస్తూ విధులు బహిష్కరించిన గుంతకల్లు న్యాయవాదులు

**గుంతకల్లు నవంబర్ 11 (ప్రజా జ్యోతి):** పుత్తూరు కోర్టులో ఏ.రాజశేఖర్ న్యాయవాదిపై కోర్టు ఆవరణలో ప్రత్యర్థి క్లైంట్ కారుతో గుద్ది హత్యయత్నా నికి పాల్పడ్డాడని నిరసిస్తూ నవంబర్ 11, 12 తేదీలలో రెండు రోజులపాటు గుంతకల్లు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు విధులు బహిష్కరిస్తున్నట్లు గుంతకల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు జయరామ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృష్ణారెడ్డి,సీనియర్ న్యాయవాదులు సి.వెంకటేశ్వ ర్లు, భాస్కర్ గౌడ్, వెంకట్ నాయుడు, ఆర్ బడే సాబ్, గోపాలకృష్ణ,గురు ప్రసాద్, మద్దికేర వెంకటేశులు, చంద్ర శేఖర్,తిమ్మప్ప, ఈదురు వలి, శివరావు,నరసింహారావు, మస్తాన్, పార్వతి,తదితరు న్యాయవాదులు మాట్లాడు తూ అడ్వకేట్



ప్రొటెక్షన్ యాక్ట్ ను అమలు చేయడానికి తక్షణ మే చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వానికి అభ్యర్థిం చింది.పోలీస్ సూపరింటెం డెంట్ తక్షణమే సమర్థవంత మైన విచారణ జరిపి కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## వ్యవసాయ శాఖ సలహాలు రైతులకు అధిక దిగుబడులు :





**శిరివెళ్ల నవంబర్ 11 ప్రజా జ్యోతి న్యూస్** సిరివెళ్ల మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గల రైతన్నలకు వ్యవసాయ శాఖ అధికారులు శాస్త్రవేత్తలు ఇచ్చే సలహాల వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చు అని మండల వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని గుంపుర మానుదిన్నె గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం జొన్న పంటలో తెగుళ్ల నివారణ కోసం ఒక ఎకరానికి 3 జి గుళికలు 5 కేజీల మోతాదులో ఇసుకలో కలిపి చల్లుకోవాలని అలాగే ఫార్ములా 4 ఒక లీటర్ నీటిలో నాలుగు గ్రాములు వేసి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. ప్రస్తుతం వరి పంట పొట్టదశ పాలు పోసుకునే దశ, గింజ దశ చేరుకున్నదని ఒక ఎకరానికి 5 కేజీల కార్బొఫురాన్ గుళికలు చల్లుకొని టిల్ట్ క్రిమిసంహారక మందును ఇచికారి చేయించుకోవాలని రైతులకు సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన మోతాదులో భూసార మందులు గాని రసాయనిక మందులు గాని వాడడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చు అని అలాగే పలు రకాల తెగుళ్ళ వైరస్ల నుండి గట్టెక్క వచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ విజయ శేఖర్ వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఎగువ అహోబిలం క్షేత్రం హుండీ ఆదాయంగా రూ.69.90 లక్షలు..



**ఆళ్లగడ్డ నవంబర్ 11 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఎగువ అహోబిలంలో మంగళవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి హుండీ కానుకల లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అహోబిల మఠం సీఈఓ సుందర రాజన్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాల పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరిగింది. ఎగువ అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి, శ్రీ చెంచులక్ష్మి అమ్మవారి ఆలయాలలో ఏర్పాటు చేసిన హుండీల ద్వారా రూ .69.90 రాబడి లభించినట్లు మఠం అధికారులు తెలిపారు. రేపు దిగువ అహోబిలం క్షేత్రంలో కూడా హుండీ లెక్కింపు ఉంటుందని మఠం అధికారులు తెలిపారు.

## మాలల రణభేరి సభను విజయవంతం చేయాలని పోస్టర్ విడుదల



**నవంబర్ 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు ఏపీ ఎన్జీవోస్ హోమ్ లో జరిగిన మాల మహానాడు జి చెన్నయ్య వర్గం కడప జిల్లా, జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య, జాతీయ మహిళా అధ్యక్షురాలు మంచా నాగమల్లేశ్వరి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ముతోటి పౌలు హలో మాల చలో హైదరాబాద్ మాలల రణభేరి సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తు పోస్టర్ రిలీజ్ కార్యక్రమం మాల మహానాడు కడప జిల్లా అధ్యక్షులు జేష్టది భాస్కర్, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, ఉమెన్ రైట్స్ మేకల వెంకటన్న, కడప జిల్లా యూత్ ప్రెసిడెంట్ తీట్ల చిట్టి బాబు, కడప జిల్లా ఉపాధ్యక్షులు, బేరి అహరోన్ చేతుల మీదుగా కరపత్రాలు అలాగే మాలల రణభేరి పోస్టర్లు విడుదల చేయడం, హైదరాబాద్ మహానగరంలో సరూర్నగర్ స్టేడియం నందు నవంబర్ 23న జరగబోవు మాలల రణభేరి సభను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంఘ అధ్యక్షుడు పి రాజేష్, బాల దాసరి జకారియా, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే గేటును పాల వ్యాన్ ఢీకొని ట్రాఫిక్కు అంతరాయం



**నవంబర్ 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కమలాపురం రైల్వే గేటును ఢీకొన్న పాల వ్యాను ట్రాఫిక్ అంతరాయం జరిగి చాలాసేపు వాహనాలు నిలిచిపోయాయి. హుటాహుటిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని స్తంభించిన ట్రాఫిక్ ను నియంత్రించారు. రైల్వే గేటును రిపేరు చేస్తున్న రైల్వే సిబ్బంది. రిపేరుకు ఎక్కువ సమయం పట్టినందువల్ల స్కూల్ వదిలే సమయం కాబట్టి విద్యార్థులు, ప్రయాణికులకు అవస్థలు పడ్డారు. మొంత తుఫాను వర్షాలు కురిసి వర్షం 10 రోజులు అయినా రైల్వే గేట్ సమీపంలో ఉన్న అండర్ బ్రిడ్జిలో నీటిని తొలగించి ఉంటే ఇన్ని అవస్థలు పడాల్సిన అవసరం లేదు చిన్న చిన్న వాహనాలైనా ఆ దారి నుండి వెళ్ళేవి కనీసం అండర్ బ్రిడ్జిలోని నీటిని కూడా అధికారులు తొలగించకపోవడంతో ఇన్ని అవస్థలు ఏర్పడ్డాయి అని ఇప్పటికైనా అధికారులు ప్రజల సమస్యలను పట్టించుకొని నీటిని తొలగిస్తే కాస్త ఊరట లభిస్తుందని ప్రజలు వేడుకుంటున్నారు.

# విద్యార్ధి శశాంత్ ని కొట్టిన ఎస్పీబీవైడి ఎయిడెడ్ కరెస్పాండెంట్ మధుసూదన్ పై చర్యలు తీసుకోవాలి

- ఏఐఎస్ఎ

**నవంబర్ 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కడప జిల్లా సిద్ధవటం లోని బేటాలియన్ లో 10 క్లాస్ చదువుతున్న శశాంత్ తాను మాధవరం 6 లైన్ వీధి లో నివసిస్తున్నాడని అయితే నిన్నటిదినం అదే వీధిలో పార్వతీపురం ఎస్పీబీవైడి ఎయిడెడ్ స్కూల్ ఆవరణలో ఆ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు గొడవ పడుతుంటే అక్కడే వున్న శశాంత్ తన వీధి వారు అవ్వడం తో గొడవ పడుతున్న వారు కరెస్పాండంట్ కి కంప్లైంట్ ఇద్దాము అని వెళ్లడంతో పాటు శశాంత్ ని కూడా పిలవడం తో వెళ్ళాడు అక్కడే వున్న మధుసూదన్ నీకు ఏం పని ఇక్కడ? అని తనకి. ఇష్టం వచ్చినట్లు కొట్టి. కనీసం తన పేరెంట్స్ కి ఇంటిమేషన్ కుడా ఇవ్వకుండా కొట్టారు. అయితే తన తల్లి అక్కడికి చేరుకొని విషయం అడగగా అవేవి చెప్పకుండా, ఆమెను కుడా బూతు పదజాలంతో తిట్టడం సరైన పద్ధతి కాదు అని అఖిల భారత విద్యార్ధి సంఘం ఏఐఎస్ఎ జిల్లా కన్వీనర్ బి అనిల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ విద్యార్థులు తప్పు చేస్తే పేరెంట్స్ ని పిలిపించి సరైన పద్ధతిలో వారి సమక్షంలోనే కౌన్సిలింగ్ ఇచ్చి భయం పెట్టాల్సింది పోయి ఒక వీధి. రౌడీని కొట్టినట్లు. కొట్టడం. సరైన పద్ధతి కాదని వారన్నారు. వెంటనే డీఈఓ కి ఫోన్ చేయగా డి ఈ ఓ . విద్యార్ధికి చికిత్స చేయించిన మెడికల్ రిపోర్ట్స్ తీసుకుని రండి అనడంతో డీఈవో ఆఫీస్ కి వెళ్లగా వెంటనే స్పందించి నోటీసులు జరిచేస్తాం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎ జిల్లా కో కన్వీనర్ సురేష్, సిద్దవటం నాయకులు కుమార్, శివ. జిల్లా నాయకులు ప్రసాద్ లు పాల్గొన్నారు.




# వేంపల్లి యు.జి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్.

**నవంబర్ 11 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** జిల్లాలోని వేంపల్లి యు.జి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ లో రికార్డులు పరిశీలించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పాత నేరస్థులు, సస్పెక్ట్ ల కార్యకలాపాలపై నిఘా ఉంచాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలకు వెళ్లి ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని ఆదేశించారు. గ్రామాల్లో నైట్ హాల్ట్ చేయాలని ఆదేశించారు. ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల్లో నిరంతరం నిఘా ఉంచి కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ తదితర నేరాలు జరగకుండా గట్టిగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ కేసులు త్వరితగతిన విచారించి పరిష్కరించాలని ఆదేశించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా డే బీట్ లు, నైట్ బీట్ లు పెంచాలని ఆదేశించారు. అనుమానాస్పదంగా తిరిగే వారిని విచారించాలన్నారు. స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలన్నారు. సమస్యను సావధానంగా విని చట్ట పరిధిలో న్యాయం చేయాలన్నారు.




# ఉచిత మెడికల్ క్యాంపు కు విశేష స్పందన





- ఉచితంగా మందులు పంపిణీ చేసిన తాడివలస సిబ్బంది
- ఇంటింటా వెళ్ళి గర్భిణీ స్త్రీలు , బాలింతలకు వైద్య సేవలు అందజేత

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండల కేంద్రంలో నాయుడు వీధిలో ఉన్న ప్రభుత్వ విలేజ్ హెల్త్ క్లీనిక్ సెంటర్ లో తాడివలస పి.హెచ్.సి నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపు కు విశేష స్పందన లభించింది. పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు వచ్చి ఈ శిబిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు డాక్టర్ కె నవీన్ కుమార్ ,డాక్టర్ అనూష రోగులను పరీక్షించి వైద్య సేవలు అందజేశారు. అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వీటితోపాటు ఇంటింటికీ వెళ్ళి గర్భిణీ స్త్రీలు , బాలింతల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. నెలలు నిండి ఉన్న గర్భిణీ స్త్రీలకు డాక్టర్ అనూష పలు సూచనలు , సలహాలు అందజేశారు. ఈ శిబిరంలో స్థానిక సాయి మెడికల్స్ అధినేత ,మాజీ ఎంపీటీసీ కోరుకొండ సాయికుమార్ పాల్గొని సుమారు రూ. 10 వేలు విలువగల మందులను ఉచితంగా ప్రజలకు అందజేయమని సాయి మెడికల్స్ ద్వారా డాక్టర్ల చేత ప్రజలకు అందజేశారు. ప్రత్యేకించి అంగన్వాడీ కేంద్రాల్లో రెండు సంవత్సరాల లోపు పిల్లలు ఉన్న తల్లులకు విటమిన్ డి డ్రాప్స్ , కడుపునొప్పికి సంబంధించిన చుక్కలు మందులు సుమారు 50 మంది పిల్లలకు డాక్టర్లతో సాయికుమార్ అందించారు. ఈ కార్యక్రమంలో , మాజీ జెన్కో డైరెక్టర్ బాషా ఆనంద్ మోహన్ , , డాక్టర్ అనూష ,వార్డు మెంబర్లు అనకాపల్లి శివ కుమార్ , గుడ్ల అప్పారావు మాస్టారు ,వైద్య సిబ్బంది , అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మౌలానా అబ్దుల్ కలం ఆజాద్ 137 వ జయంతి వేడుకలు

**గుంతకల్లు నవంబర్ 11 (ప్రజా జ్యోతి):** స్వతంత్ర భారతదేశం తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి వేడుకలు మంగళవారం పట్టణంలో ట్రావెల్స్ బంగ్లా సర్కిల్ నందు గల విగ్రహానికి గుంతకల్లు మండలం టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి కూటమి నాయకులు, కార్యకర్తల తో కలిసి అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణ స్వామి మాట్లాడు తూ భారతదేశం కోసం వారి జీవితాలను త్యాగం చేసి స్వాతంత్రాన్ని తీసుకొచ్చి, విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మహాను భావుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు భవిష్యత్తులో మంచి మార్గాలను ఎంచుకోవా లని అన్నారు. ఈ కార్యక్రమం లో వేదవ్యాసు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ముస్లిం మైనారిటీ నాయకులు గుజిరి ముహమ్మద్ ఖాజా, ఫజుల్ రెహ్మాన్,సద్దాం హుస్సేన్, పామిడి మస్తాన్, టెంకాలు యూసఫ్,కె వలీ భాషా, ఫ్రూట్ మస్తాన్, అంబులెన్స్ షామీర్, పొట్టి పాడు మహబూ,ఆటో సాదిక్, ఫాజులు ఖాన్,అల్లాహబక్ష్, నబీ,రఫీ, కూటమి నాయకులు డాక్టర్ హిమబిందు, రామన్న చౌదరి,అంజి,ఆమ్లెట్ మస్తాన్ యాదవ్,తలారి మస్తానప్ప , సంజీవ్ రాయుడు,కౌన్సిలర్లు రవి కుమార్,సుధాకర్, ప్రభాకర్, నందీశ్వర, వీరేష్, చిప్పిగిరి ప్రతాప్,యుగంధర్, రామ రాజు, సప్లయర్ హనుమంతు, శివన్న, కృష్ణ నాయక్, ఓ.చంద్రయ్య,అశోక్, బసవరాజ్, ఎర్రన్న, గిడ్డయ్య, చకిల్ సీనా,పులికొండ, కనిగివిటి మోహన్, హరి చామండి, మున్నయ్య, కె ల్ సిన, మధు, వాసు,ఉమా, రాయల్ వెంకటేష్, పెంచల పాడు వెంకటేష్,బీజేపీ నాయకులు కొలిమి రామాంజినాలు,గుర్రం సూర్యనారాయణ, విజయలక్ష్మీ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## నేడు ఘనంగా కోదండ రామాలయంలో కార్తీకమాస పూజలు

- ఉసిరిక వృధ్ధం వద్ద సోమూహిక సాలిగ్రామ ,దీప దానాలు , వనభోజన కార్యక్రమం
- భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలి
- ఆలయ ప్రధాన అర్చకులు పొందూరు జగన్నాథ ఆచార్యులు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో మార్కెట్ ఆవరణలో కొలువుదీరిన ప్రసిద్ధ ప్రాచీన దేవాలయం అయినటువంటి కోదండ రామాలయంలో కార్తీకమాస పూజలు ఘనంగా జరుగు తున్నాయి. ఇందులో భాగంగా నేడు బుధవారం నాడు ఆలయ ప్రాంగణం వద్ద ఉసిరిక వృక్షం వద్ద ఆలయ ప్రధాన అర్చకులు పొందూరు జగన్నాథ ఆచార్యులు ఆధ్వర్యంలో ఉసిరిక వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ,అనంతరం సామూహిక సాలిగ్రామ దానాలు , దీప దానాలు తదితర దానాది కార్యక్రమాలు నిర్వహించనున్నారు. వీటితోపాటు ఉసిరిక వృక్షం వద్ద వనభోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారని జగన్నాథ ఆచార్యులు తెలిపారు. ఈ కార్తీకమాసంలో ఉసిరిక వృక్షం వద్ద వనభోజన కార్యక్రమం ఎంతో విశిష్టమైనది , ఎంతో పుణ్య ఫలం లభిస్తుందని , ఆసక్తి గల భక్తులు ఉదయం 10 గంటలకు ఈ పూజాది కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఈ రోజు బెలమాం గ్రామం లో ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



ఈ కార్యక్రమంలో వరి పంట లో సస్యరక్షణ చర్యలు మరియు పంట కోత సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, రబీ పంటకాలానికి అనుకూలమైనటువంటి పెసరు మరియు మినుము పంట రకాల గురించి వ్యవసాయ పరిశోధన స్థానం, ఆముదాలవలస ప్రధాన శాస్త్రవేత్త డా" చిట్టిబాబు గారు రైతులకు వివరించడం జరిగింది. మరియు అపరాల్లో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం నుంచి వచ్చిన వ్యవసాయ సహాయాధికారి విజయ,మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు, గ్రామ సర్పంచ్ కనుగుల కిషోర్, గ్రామ వ్యవసాయ సహాయకులు గురుగుబెల్లి తేజేశ్వరావు మరియు రైతులు పాల్గొన్నారు.

## అందెశ్రీ కి నివాళులు అర్పించిన శ్రీ విజేత విద్యార్థులు



**తాళ్లపూడ, నవంబర్ 11, ప్రజాజ్యోతి న్యూస్** కవి, రచయిత, వాగ్గేయకారుడు అందెశ్రీ మృతికి సంతాపం ప్రకటిస్తూ శ్రీ విజేత హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు డా జె వి ప్రమోద్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ విజేత చిన్నారులు అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ ఇంచార్జ్ కె కరుణ మాట్లాడుతూ ప్రజా కవిగా ప్రకృతి కవి గా అందెశ్రీ ప్రసిద్ధి చెందారని, తెలంగాణ రాష్ట్ర గీతంగా అందెశ్రీ రచించిన జయ జయహె తెలంగాణ గీతం ఎంపిక కావడం గర్వించదగిన విషయం అని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే అఖిలప్రియ



**ఆళ్లగడ్డ నవంబర్ 11 ప్రజా జ్యోతి న్యూస్** సోమవారం రాష్ట్ర రాజధాని అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల సమస్యలను వారికి వివరించారు. ముఖ్యమంత్రి గారు నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే ఆళ్లగడ్డ శిల్పులు రూపొందించిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ప్రతిమను ముఖ్యమంత్రి కి అందజేయడం జరిగింది. ఆళ్లగడ్డ శిల్పకారుల ప్రతిభ, నైపుణ్యాన్ని చూసి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో అభినందించారు. అదేవిధంగా అహోబిలం నరసింహ స్వామి ఆలయాన్ని జాతీయ స్థాయిలో ప్రమోట్ చేయడానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తీసుకుంటున్న చర్యలను సీఎం చంద్రబాబు నాయుడు కు తెలియజేయడం జరిగింది.

## నా మిత్రుడు కిజన్మదినశుభాకాంక్షలు




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** అనంతపురం జిల్లా పామిడి పట్ట ణం లో మా మిత్రుడు చిన్ననాటి స్నేహితుడు పుట్టినరోజు సందర్భంగా మా ఫ్యామిలీ తరపునుంచి చిరుకాలం ఫ్యామిలీ సుఖసంతోషాలతో ఆనందంగా వర్ధిల్లాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను నా మిత్రుడు బెంగళూరులో వర్కింగ్ లో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని పై ఉద్యోగానికి పదోన్నతి పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా మీ ప్రజా జ్యోతి విలేకర్ సుబ్బు నీ మిత్రుడు బంధం రమేష్

# అన్నవరంలో ఇండస్ట్రియల్ పార్క్ కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ





**కాకినాడ జిల్లా నవంబర్ 11 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ సమీపంలోని జాతీయ రహదారిపై మూడు ఎకరాల విస్తీర్ణంలో సుమారు 15 కోట్ల రూపాయల వ్యయంతో సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ (ఇండస్ట్రియల్ పార్క్) నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే సత్యప్రభ భూమి పూజ నిర్వహించారు. ఈ ప్రాజెక్టు సీడీపీ మరియు ఏపీఐఐసి క్యాపిటల్ ఫండ్ నిధులతో అమలు కానుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి,ఆర్థికంగా వారిని ఎదగనివ్వాలనే లక్ష్యంతో సీఎం నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి శ్రీకారం చుట్టారని తెలిపారు. అందులో భాగంగా అన్నవరంలో రూ. 15 కోట్ల నిధులతో ఇండస్ట్రియల్ పార్క్‌ను నిర్మించబోతున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తూ,యువత స్వయం ఉపాధి పొందేందుకు,పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే సత్యప్రభ తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ,నియోజకవర్గ జనసేన సమన్వయకర్త మేడిశెట్టి బాబీ,నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు,ఏపీఐఐసి జోనల్ మేనేజర్ రమణారెడ్డి,సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా, స్థానిక కూటమి నాయకులు వీర్ల సూరిబాబు, బద్ది రామారావు, గాబు కృష్ణమూర్తి,బొమ్మిడి సత్తిబాబు, రాజాల చిట్టిబాబు, బచ్చల గంగ,ఈగల దేవుళ్ళు,రాజాల చిట్టిబాబు, కరణం సుబ్రహ్మణ్యం,గాబు సుభాష్, తలపంటి బుజ్జి ,ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో వార్షిక తనిఖీ చేసిన ఐజి జివిజి అశోక్ కుమార్

పిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడితే రౌడీ షీట్ ఓపెన్

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

గంజాయిపై ఉక్కుపాదం

మీడియా సమావేశంలో ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్





**కాకినాడ జిల్లా నవంబర్ 11(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు వార్షిక తనిఖీలో భాగంగా ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో కాకినాడ జిల్లా ఎస్పి జి బిందు మాధవ్ తో కలిసి ఏలూరు రేంజ్ ఐజి జి వి జి అశోక్ కుమార్ తనిఖీలు చేపట్టారు. ముందుగా ఐజి అశోక్ కుమార్ కి పోలీస్ అధికారులు స్వాగతం పలకగా,పోలీస్ గార్డు సిబ్బంది గౌరవ వందనం చేసారు. అనంతరం ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఐజి జి వి జి అశోక్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ వార్షిక తనిఖీలో భాగంగా ప్రత్తిపాడు ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ పోలీస్ స్టేషన్ కు రావడం జరిగిందని తెలుపుతూ ప్రత్తిపాడు సర్కిల్ పరిధిలో పోలీసుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్తిపాడు సర్కిల్ పరిధిలో మేజర్ ఇష్యూస్ ఏమి లేవని,రొటీన్ క్రైమ్ మాత్రమే ఉందని,వాటిని వెంటనే పరిష్కరించడం కూడా జరుగుతుందన్నారు. ఏలూరు రేంజ్ పరిధిలో ఉన్న జాతీయ రహదారిపై సబ్ డివిజన్ పరిధిలో ప్రతిరోజు ఒక ఎస్సైతో పెట్రోలింగ్ చేసే విధంగా ఎస్పీలకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. చిన్న పిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడితే రౌడీ షీట్లు ఓపెన్ చేస్తామని తెలిపారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. రాత్రిపూట ఈ మధ్యకాలంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నందున డ్రంక్ అండ్ డ్రైవ్,ఓవర్ స్పీడుపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. గంజాయి రవాణా చేసేవారిపై, విక్రయించే వారిపై,సాగు చేసే వారిపై ప్రత్యేక నిఘా చేపట్టాలని ఆదేశాలు జారీ చేశామని ఆయన తెలిపారు. అలాగే గుడ్ టచ్,బ్యాడ్ టచ్, సోషల్ మీడియాలో వేధింపులు తదితర అంశాలపై బాల బాలికలకు శక్తి టీంలతోపాటు స్థానిక ఎస్సైలతో అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు ,ప్రత్తిపాడు, ఏలేశ్వరం, అన్నవరం ఎస్సైలు ఎస్ లక్ష్మి కాంతం,ఎన్ రామలింగేశ్వరరావు, ఎల్ ప్రసాద్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పూసలవాడ స్కూల్ విద్యార్థుల ప్రమాదం ఘటనపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలి

ఏ.ఐ.ఎస్.బి జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్

**గోపవరం నవంబర్ 11( ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేలు పట్టణంలోని గోపవరం మండలం పరిధిలో ని పూసలవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులతో పనులు చేయించుకొని విద్యార్థులు ప్రమాదానికి గురికావడానికి కారణమైన ఘటనపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపి పీ.ఈటి. రమేష్ ను వెంటనే సస్పెండ్ చేయాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏ.ఐ.ఎస్.బి జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక ఏ.ఐ.ఎస్.బి జిల్లా కార్యాలయంలో వారు మాట్లాడుతూ పూసలవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పి.ఈ.టి రమేష్ విద్యార్థులతో సొంత పనులు చేయించుకుంటూ విద్యార్థుల ప్రమాదానికి కారణమయ్యాడని వారు తెలిపారు. పాఠశాలలోని 7వ తరగతి విద్యార్థి, 10వ తరగతి విద్యార్థులను పిఈటి రమేష్ తన బైక్ తీసుకు రమ్మని చెప్పగా విద్యార్థులు బైక్ తీసుకొచ్చే సమయంలో ప్రమాదానికి గురై విద్యార్థులు కాళ్ళు, చేతులు విరిగి తీవ్రంగా గాయపడ్డారని వారు తెలిపారు. పాఠశాల సమయంలో విద్యార్థులతో పని చేయించుకుంటూ వారు ప్రమాదానికి గురైతే కనీసం వారిని హాస్పటిల్ కి కూడా తరలించకుండా నిర్లక్ష్యం వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పిఈటి, పాఠశాల సిబ్బందిపై వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థులు చదువుకోవడానికి పాఠశాలకు వస్తే వారితో పనులు చేయించుకుంటూ వారు ప్రమాద భారిన పడి తీవ్ర గాయాలపాలు కావడానికి కారణమైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపి బాధ్యులను సస్పెండ్ చేయాలని, విద్యార్థుల కు వైద్య ఖర్చులు ఉపాధ్యాయులు, ప్రభుత్వమే భరించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా




వ్యాప్తంగా ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి నాయకులు అఖిల్, చింటూ లు పాల్గొన్నారు.

# సర్దార్150 ఐక్యత పాదయాత్ర... యువతకు దేశభక్తి స్ఫూర్తి

**బాపట్ల నవంబర్ 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సర్దార్ఏ150 ఐక్యత పాదయాత్ర యువతలో దేశభక్తి, ఐక్యత, పౌరబాధ్యతల పట్ల అవగాహన పెంచనున్నదని మై భారత్, ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపసంచాలకులు కిరణ్మయి దేవిరెడ్డి తెలిపారు. మంగళవారం బాపట్ల మున్సిపల్ కార్యాలయంలోని వి.సీ హాల్లో మీడియా సమావేశం నిర్వహించారు. విభజిత భారతదేశాన్ని ఏక్ భారత్ ఆత్మనిర్భర్ భారత్ సూత్రంతో ఏకతాటిపైకి తీసుకువచ్చే ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోడీ ఈ జాతీయ కార్యక్రమాన్ని ఆవిష్కరించినట్లు ఆమె తెలిపారు. యువజన వ్యవహారాల మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మై భారత్ ద్వారా వికసిత్ భారత్ పాదయాత్రలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని వివరించారు. జిల్లా స్థాయిలో సర్దార్ఏ150 ఐక్యత పాదయాత్ర ఈ నెల 13న ఉదయం 9.30 గంటలకు బాపట్ల మున్సిపల్ హైస్కూల్ నుండి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగి, అనంతరం మానవహారం నిర్వహిస్తారని తెలిపారు. 150వ జయంతిని పురస్కరించుకొని భారత్ ఐరన్ మేన్ సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ ఐక్యతకు చేసిన సేవలకు స్మారకంగా ఈ కార్యక్రమం జరుగుతుందని వివరించారు. సోషల్ మీడియా రీల్ పోటీ, వ్యాసరచన పోటీ, సర్దార్ఏ150 యువ నాయకుల వంటి కార్యక్రమాలలో పాల్గొని ఎంపికైన 150 మంది యువతకు జాతీయ పాదయాత్రలో పాల్గొనే అవకాశం కలుగుతుందని తెలిపారు. రిజిస్ట్రేషన్‌కు నవంబర్ 25 వరకు అందుబాటులో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా బీజేపీ అధ్యక్షుడు బంగారు బాబు కార్యదర్శి కె.వి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## నేడు జరిగే ప్రమాణస్వీకారం మహోత్సవంలో తెలుగుదేశం కుటుంబ సభ్యులందరూ పాల్గొనాలని ప్రార్ధన...

**మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు!**



**జి.కొండూరు:(అక్టోబర్ 11 ప్రజా జ్యోతి** ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు): ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం జి.కొండూరు పినపాక గ్రామానికి చెందిన తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ.. .రనేడు అనగా ది. 12.11.2025 న బుధవారం,ఉదయం 10 గంటల నుంచి జి.కొండూరు మండలంలోని చెవుటూరు శివారు పాత శివసాయి హొటల్ ఎదురుగా మామిడితోటలో తెలుగుదేశం పార్టీ మైలవరం నియోజకవర్గ పరిధిలోని మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ స్థాయి కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం జరుగుతుందని,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ , ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు, కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాం , నూర్ భాషా, దూదేకుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, ఎమ్మెల్సీ ఆలపాటి రాజా , మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు పాల్గొననున్నారని మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు తెలిపారు. కావున ఈ ప్రమాణస్వీకారం మహోత్సవంలో జి.కొండూరు మండలం లోని అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ తప్పనిసరిగా పాల్గొనాలని తెలిపారు.

## రహదారులు, పొలాలు నష్టం 370 కోట్లుగ కేంద్ర బృందం అంచనా



**బాపట్ల నవంబరు 11 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మొంథా తుపాను ప్రభావంతో బాపట్ల జిల్లా భారీ నష్టం చవిచూసింది. కేంద్ర బృందం మంగళవారం చీరాల, వేటపాలెం, కారంచేడు మండలాల్లో పర్యటించింది. సంయుక్త కార్యదర్శి పౌసుమి బసు, ఇతర అధికారులు ధ్వంసమైన రహదారులు, పొలాలను పరిశీలించారు. రామాపురంవాడరేవు రహదారిపై 36 మీటర్ల వరకు, పలు చోట్ల కల్వర్టులు కూలిపోయినట్టు కలెక్టర్ వివరించారు. పొట్టి సుబ్బయ్యపాలెం బీచ్ వద్ద 80 మీటర్ల వరకు రహదారి చెదిరిపోయింది. కప్పల వాగు పర్చూరు వాగు వద్ద జాతీయ రహదారి కూడా కోతకు గురైంది. కలెక్టర్ కేంద్ర బృందానికి వివరించుతూ 220 గ్రామాలు ప్రభావం 30 గ్రామాలు నీట మునిగాయి 31 వేలకుపైగా కుటుంబాలకు నష్టం 17 వేల ఎకరాల్లో పంటలు దెబ్బ రిచ్ రూ. 370.02 కోట్ల నష్టం నష్టం పూడ్చడానికి భారీ నిధులు అవసరమని, తాత్కాలిక పునరుద్ధరణ పనులు ప్రారంభించామని కలెక్టర్ చెప్పారు. మేము ప్రత్యక్షంగా చూశాం. నివేదికను కేంద్రానికి పంపిస్తాం అని పౌసుమి బసు తెలిపారు.

## నేషనల్ స్థాయి అథ్లెటిక్స్ కు ఎంపికైన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల , బద్వేల్ విద్యార్థిని

:ఎస్.కె జాస్మిన్



**గోపవరం నవంబర్ 11( ప్రజా జ్యోతి న్యూస్)** జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల బద్వేల్ నందు 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని షేక్ జాస్మిన్ శ్రీకాకుళం జిల్లా పలాసలో జరిగిన అండర్ 14 రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ హైజంప్ పోటీలలో రెండవ స్థానం సాధించి నేషనల్ స్థాయిలో జరిగే పోటీలకు అర్హత సాధించింది. మరియు 4ఐ100 మీటర్ల రిలే పోటీలలో మూడవ స్థానం సాధించగా ఇదే పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న దాదాపీర్ అనే విద్యార్థి డిస్కస్ త్రో లో నాలుగవ స్థానం సాధించడం జరిగింది. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. వెంకట సుబ్బారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు ఆర్. సుబ్బారావు, కె. కొండయ్య, ఆర్. వెంకటరమణ, బాలయ్య .యస్ నాగరాజా రెడ్డి మరియు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థులు వీరిని అభినందించారు.

## నేడు ఘనంగా కోదండ రామాలయంలో కార్తీకమాస పూజలు


**- ఉసిరిక వృధ్ధం వద్ద సోమూహిక సాలిగ్రామ ,దీప దానాలు , వనభోజన కార్యక్రమం**

**- భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలి**

**- ఆలయ ప్రధాన అర్చకులు పొందూరు జగన్నాథ ఆచార్యులు**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో మార్కెట్ ఆవరణలో కొలువుదీరిన ప్రసిద్ధ ప్రాచీన దేవాలయం అయినటువంటి కోదండ రామాలయంలో కార్తీకమాస పూజలు ఘనంగా జరుగు తున్నాయి. ఇందులో భాగంగా నేడు బుధవారం నాడు ఆలయ ప్రాంగణం వద్ద ఉసిరిక వృక్షం వద్ద ఆలయ ప్రధాన అర్చకులు పొందూరు జగన్నాథ ఆచార్యులు ఆధ్వర్యంలో ఉసిరిక వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ,అనంతరం సామూహిక సాలిగ్రామ దానాలు , దీప దానాలు తదితర దానాది కార్యక్రమాలు నిర్వహించనున్నారు. వీటితోపాటు ఉసిరిక వృక్షం వద్ద వనభోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారని జగన్నాథ ఆచార్యులు తెలిపారు. ఈ కార్తీకమాసంలో ఉసిరిక వృక్షం వద్ద వనభోజన కార్యక్రమం ఎంతో విశిష్టమైనది , ఎంతో పుణ్య ఫలం లభిస్తుందని , ఆసక్తి గల భక్తులు ఉదయం 10 గంటలకు ఈ పూజాది కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.



# మెగాస్టార్ చిరంజీవి - బాబీ కొల్లి కాంబోలో 'మెగా 158' సెన్సేషన్ ఆయన చేరికతో హైప్ డబుల్!

మెగాస్టార్ చిరంజీవి వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇప్పటికే 'విశ్వంభర' షూటింగ్ దాదాపు పూర్తిచేసిన ఆయన, ప్రస్తుతం 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రానికి ఫైనల్ టచ్ ఇస్తున్నారు. ఈ సినిమా పూర్తైన వెంటనే మరో భారీ ప్రాజెక్ట్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఈ చిత్రం దర్శకుడు బాబీ కొల్లి డైరెక్షన్‌లో తెరకెక్కనుంది. ప్రస్తుతం 'మెగా 158' ప్రచారం జరుపుకుంటున్న ఈ చిత్రం పాన్ ఇండియా సినిమాగా రూపొందనుంది. ఈ సినిమా కాస్టింగ్, టెక్నీషియన్ల ఎంపికలపై గత కొద్ది రోజులుగా ఫిలింసర్కిల్స్‌లో జోరుగా చర్చ నడుస్తోంది. తాజాగా ఈ మూవీకి సంబంధించిన కీలక అప్‌డేట్ బయటకు వచ్చింది. 'మెగా 158' సినిమాకి మాలీవుడ్ టాప్ డీఓపీ నిమిష్ రవి సినిమాటోగ్రఫీ నిర్వహించనున్నారని సమాచారం. 'లుకా', 'రోర్‌షాక్', 'కురుప్', 'కింగ్ ఆఫ్ కొట్టా' వంటి మలయాళ చిత్రాలతో అద్భుతమైన విజువల్స్ అందించిన నిమిష్, టాలీవుడ్‌లో 'లక్కీ భాస్కర్' ద్వారా ఎంట్రీ ఇచ్చారు. ఇటీవల భారీ విజయం సాధించిన 'లోకా చాప్టర్ 1' చిత్రానికి కూడా ఆయనే సినిమాటోగ్రాఫర్. ఇప్పుడు ఈ ప్రతిభావంతుడైన టెక్నీషియన్ చిరంజీవి - బాబీ ప్రాజెక్ట్‌తో జాయిన్ అవుతుండటంతో సినిమా హైప్ మరింత పెరిగింది. 'మెగా 158'లో ఇద్దరు హీరోలు కనిపించనున్నారని, అందులో ఒకరుగా తమిళ హీరో కార్తీ ఉండబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే బాలీవుడ్ దర్శకుడు-నటుడు అనురాగ్ కశ్యప్ విలన్‌గా నటించే అవకాశం ఉందని టాక్. హీరోయిన్‌గా మాళవిక మోహనన్ పేరు వినిపించినా, ఆమె దీనిని ఖండించింది. సంగీత దర్శకుడిగా మొదట ఎస్. థమన్ పేరు వచ్చినా, తరువాత దేవిశ్రీ ప్రసాద్ కూడా రేసులో ఉన్నారని ప్రచారం. వీరిలో ఎవరు ఫైనల్ అవుతారో త్వరలో తెలుస్తుంది. చిరంజీవి %-% బాబీ కాంబోలో వచ్చిన 'వాల్తేరు వీరయ్య' 2023 సంక్రాంతికి భారీ హిట్‌గా నిలిచింది. రూ.230 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసిన ఆ సినిమా తర్వాత, వీరిద్దరి కాంబోపై అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ చిత్రాన్ని ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె నారాయణ, లోహిత్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు.

# అల్లరి నరేశ్ క్రైమ్ థ్రిల్లర్.. ట్రైలర్ వచ్చేసింది



కామెడీ సినిమాలతో అభిమానులను అలరించిన హీరో అల్లరి నరేశ్. అయితే గత కొంతకాలంగా తన ట్రెండ్‌కు భిన్నంగా మాస్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఉగ్రం, బచ్చలమల్లి చిత్రాలతో తన ట్రాక్ మార్చాడు. అయితే ఈ చిత్రాలేవీ ఆయనకు పెద్దగా కలిసి రాలేదు. అయినా మళ్లీ అదే ట్రాక్‌లో వెళ్తున్నారు. ఈ సారి మాస్‌కు భిన్నంగా క్రైమ్ థ్రిల్లర్ మూవీతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు. తాజాగా అల్లరి నరేశ్ నటించిన క్రైమ్ అండ్ హారర్ థ్రిల్లర 12ఏ రైల్వే కాలనీ ఈ చిత్రాన్ని నాని కాసరగడ్డ దర్శకత్వంలో తెరకెక్కించారు. పొలిమేర చిత్రాల డైరెక్టర్ అనిల్ విశ్వనాథ్ ఈ సినిమాకు కథ అందించారు. ఈ చిత్రంలో పొలిమేర ఫేమ్ కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటించింది. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ చిత్రం నవంబర్ 21న థియేటర్లలో విడుదల కానుంది. తాజాగా విడుదలైన ట్రైలర్ చూస్తే కథ మొత్తం మర్డర్ కేసు చుట్టే తిరగనున్నట్లు తెలుస్తోంది. ఓ హత్య కేసు ఆధారంగా ఈ సినిమాను రూపొందించినట్లు అర్థమవుతోంది. ఈ మూవీలో సాయి కుమార్, వైవా హర్ష, గెటప్ శ్రీను, సద్దాం, జీవన్ కుమార్, గగన్ విహారి, అనీష్ కురువిల్లా, మధుమణి కీలక పాత్రలు పోషించారు.

# 3,800 హార్ట్ సర్జరీలకు ఆర్థిక సాయం.. గిన్నిస్ బుక్‌లో బాలీవుడ్ సింగర్



బాలీవుడ్ ప్రముఖ గాయని పలక్ ముచ్చల్ తన మంచి మనసుతో గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించుకుంది. ఆర్థిక సాయం అందక గుండె సమస్యలతో బాధపడుతున్న దాదాపు 3,800 మందికి పైగా పేద పిల్లలకు గుండె శస్త్ర చికిత్సలు చేయిందేందుకు నిధులు సమకూర్చి గిన్నిస్ బుక్‌లో కెక్కింది సింగర్. పలక్ పలాష్ ఛారిటబుల్ ఫౌండేషన్ ద్వారా నిధులు సమకూర్చి నిరుపేద పిల్లలకు హార్ట్ సర్జరీలు చేయించింది ఈ సింగర్. అయితే ఈ విషయంపై ఇప్పటికే లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకున్న సింగర్.. తాజాగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకుంది. పలక్ ముచ్చల్ ఇండోర్‌లో జన్మించింది. ఒకసారి రైలు ప్రయాణంలో పేద పిల్లలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసి చలించిపోయిన పలక్.. నిరుపేద చిన్నారుల కోసం ఏదైనా చేయాలన్న ఉద్దేశంతో ఈ సేవా సంస్థను స్థాపించింది.



# నిశ్చితార్థం గురించి అఫీషియల్‌గా చెబుతారా?

పాన్ ఇండియా సెన్సేషన్ హీరోయిన్ రష్మిక.. గత 11 నెలల్లో ఐదు విభిన్నమైన సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. రీసెంట్‌గా అయితే 'ద గర్ల్‌ఫ్రెండ్' మూవీతో వచ్చింది. దీనికి అన్నివైపుల నుంచి ప్రశంసలు వస్తున్నాయి. ఇప్పుడు ఈ మూవీని సపోర్ట్ చేసేందుకు రష్మిక కోసం స్వయంగా విజయ్ దేవరకొండ కూడా రాబోతున్నాడు. గర్ల్‌ఫ్రెండ్' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ సందర్భంగా మాట్లాడిన నిర్మాత అల్లు అరవింద్.. సక్సెస్ మీట్‌కు విజయ్ దేవరకొండని తీసుకొస్తానని అన్నారు. ఇప్పుడు అదే జరగబోతున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో బుధవారం సక్సెస్ ఈవెంట్ నిర్వహించబోతున్నారని టాక్. సాధారణంగా చూస్తే ఇందులో పెద్ద విషయమేం ఉండదు. కానీ గతకొన్నాళ్లుగా రిలేషన్‌లో ఉన్న వీళ్లిద్దరూ.. కొన్నాళ్ల క్రితమే రహస్యంగా నిశ్చితార్థం చేసుకున్నారు. ఈ విషయం అనధికారికంగా బయటకొచ్చినా విజయ్ గానీ రష్మిక గానీ బయటపడట్లేదు. ఎంగేజ్‌మెంట్ రూమర్స్ తర్వాత విజయ్-రష్మిక కలిసి తొలిసారి స్టేజీపై కనిపించబోతున్నారు. మరి ఇద్దరిలో ఎవరైనా ఈ విషయం గురించి మాట్లాడుతారా అనేది చూడాలి? మరోవైపు విజయ్-రష్మికల పెళ్లి గురించి కూడా అప్పుడే రూమర్స్ వచ్చేస్తున్నాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రాజస్థాన్‌లో డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకోనున్నారని అంటున్నారు. ఇప్పుడు కనిపించబోతున్న ఈవెంట్‌లో వివాహం గురించి కూడా ఏమైనా హింట్ ఇస్తారా అనేది చూడాలి.

# నాలుగు డ్యాన్స్ స్టెప్పులు, ఏవో డైలాగ్స్ ఇకపై అలా చేయను



నేను తెలుగు తమిళంలో స్టార్ హీరోలతో నటించాను. పవన్ కల్యాణ్, అల్లు అర్జున్, నాని, నాగ చైతన్య, శివకార్తికేయన్, కార్తి, విశాల్..ఇలా హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకున్నాను. అయితే నా కెరీర్ లో కొన్ని సినిమాలు చేసి ఉండకూడదు అని ఇప్పుడు రిగ్రెట్ ఫీల్ అవుతున్నా. కొన్ని కమర్షియల్ మూవీస్ లో నటించడం వల్ల నటిగా నాకు ఎలాంటి సంతృప్తి లభించదు. నాలుగు డ్యాన్స్ స్టెప్స్ వేసి, ఏవో డైలాగ్స్ చెప్పిస్తారు. ఈ రొటీన్ మూవీస్ చేసేప్పుడు నేను రియలైజ్ కాలేదు గానీ ఇకపై అలాంటి మూవీస్ చేయకూడదు అని నిర్ణయించుకున్నా' అని అన్నారు హీరోయిన్ అను ఇమ్మాన్యుయేల్. ఈ బ్యూటీ కీలకపాత్రలో, రష్మిక-దీక్షిత్ శెట్టి జంటగా నటించిన 'ది గర్ల్‌ఫ్రెండ్' మూవీ ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో దుర్గ అనే క్యారెక్టర్‌లో అను నటించింది. ఈ మూవీకి హిట్ టాక్ వచ్చిన నేపథ్యంలో తాజాగా అను మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఈ సినిమాకు సంబంధించిన అనుభవాలతో పాటు తన కెరీర్‌కు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ సినిమా కోసం మొదట ప్రొడ్యూసర్ ధీరజ్ నుంచి కాల్ వచ్చింది. ఆ తర్వాత రాహుల్ కలిసి స్క్రిప్ట్ చెప్పారు. స్క్రిప్ట్, నా క్యారెక్టర్ గురించి విన్న తర్వాత తప్పకుండా ఈ మూవీలో నటించాలని అనిపించింది. అమ్మాయిల గురించి ఒక మంచి విషయం చెప్పే మూవీ ఇది. ఈ చిత్రంలో నటించడం ఎంతో సంతృప్తిని ఇచ్చింది. ఇది గీతా ఆర్ట్స్ సినిమా కాబట్టి బాగా చూసుకుంటారనే నమ్మకం ఉంది. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమాకు వస్తున్న రెస్పాన్స్ హ్యాపీగా ఉంది. అయితే నేను ఏ సినిమా చేసినా ఆ మూవీకి ఎలాంటి ప్రశంసలు వస్తాయని ఆశించను. ఈ చిత్రంలో దుర్గ క్యారెక్టర్ లో నటించాను. ఫస్టాఫ్ లో కొన్ని సీన్స్ చూస్తున్నప్పుడు నా క్యారెక్టర్ ను ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో అనే భయంవేసింది. కానీ ఆ తర్వాత డైరెక్టర్ రాహుల్ నా క్యారెక్టర్ ను తీర్చిదిద్దిన విధానంతో హ్యాపీగా ఫీలయ్యా. రాహుల్ చాలా సెన్సిటివ్ డైరెక్టర్. నా క్యారెక్టర్ ఒక్కటే కాదు, అన్ని పాత్రలను చేయి పట్టి నడిపించారు. కమర్షియల్ మూవీస్ లో మాతో ఓవర్ యాక్షన్ చేయిస్తారు. ఈ చిత్రంలో నాకు అవకాశం వచ్చేసరికే రశ్మికను భూమా పాత్రకు తీసుకున్నారు. నేను భూమా పాత్రలో నటించాలని ఎప్పుడూ అనుకోలేదు. హాలీవుడ్ లో మూవీస్ చూస్తే హీరో హీరోయిన్ విలన్ ఇలా విభజన ఉండదు. ప్రతి ఒక్కరూ కథకు కాంట్రిబ్యూట్ చేసేలా క్యారెక్టర్స్ చేస్తారు. ఈ చిత్రంలో రాహుల్ అలాంటి ప్రయత్నమే చేశారు. అన్ని పాత్రలను జస్టిఫై చేసేలా మూవీ రూపొందించారు. నా కెరీర్ పరంగా అసంతృప్తిగానే ఉన్నా, అయితే నటిగా సంతృప్తి ఉంది. పెద్ద పెద్ద స్టార్స్ తో కలిసి నటించాను. అయితే నాది అవకాశాల కోసం ఆరాటపడే తత్వం కాదు. నాకు వచ్చే సినిమా తప్పకుండా దక్కుతుందని నమ్ముతా. ప్రొడ్యూసర్ ధీరజ్ తో గతంలో ఊర్వశివో రాక్షసివో సినిమా చేశాను. "ది గర్ల్ ఫ్రెండ్" లాంటి చిత్రాలు వర్కవుట్ కావాలంటే ధీరజ్ లాంటి మంచి ప్రొడ్యూసర్ ఉండాలి. మంచి టీమ్ కుదరకే గతంలో కొన్ని ఫీమేల్ సెంట్రిక్ మూవీస్ ఆదరణ పొందలేకపోయాయి. ప్రస్తుతం కొన్ని ప్రాజెక్ట్స్ డిస్కషన్స్ స్టేజ్ లో ఉన్నాయి. వాటి గురించి ఇప్పుడే ఏమీ చెప్పలేను.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com